http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శుక్రవారం 11 జూలై 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## కొత్త రేషన్ కార్డుల పంపిణీకి రంగం సిద్ధం

### అవి రాగానే ఊపందుకోనున్న ప్రక్రియ
### స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ కంటే ముందే కార్డుల పంపిణీ

- ఎన్నికలపై స్పష్టత వస్తే పంపిణీ తేదీలు ఖరారు కానున్నట్లు సమాచారం
- ఎమ్మెల్యేల చేతుల మీదుగా ప్రారంభించే అవకాశం
- ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్‌కార్డులు జారీ ప్రక్రియ, కుటుంబసభ్యుల పేర్లను పాత కార్డుల్లో చేర్చడం వంటివి జరిగాయి.
- ఈ నెల 14 నుంచి పంపిణీకి అవకాశం

హైదరాబాద్

అర్హులకు తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డుల జారీ ప్రక్రియను చేపట్టింది. కుటుంబ సభ్యుల పేర్లను కూడా పాత కార్డుల్లో చేర్చుతోంది. గత పదేళ్లుగా ఈ ప్రక్రియ నిర్వహించకపోవడంతో చాలా మంది అర్హులకు రేషన్‌కార్డులు దక్కలేదు. ఉచితంగా అందించే బియ్యం కోటా కూడా రాకపోవడంతో ఇన్నాళ్లుగా చెప్పులు అరిగేలా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగారు. ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ఈ ఏడాది ఏప్రిల్ నెల నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్‌కార్డులు జారీ ప్రక్రియ, కుటుంబసభ్యుల పేర్లను పాత కార్డుల్లో చేర్చడం వంటివి జరిగాయి. ప్రస్తుతం వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేసి అందించనున్నారు. జూన్ 2వ తేదీ నాటికి జారీ అయిన కార్డులు ఇప్పటికే జిల్లా పౌరసరఫరాలశాఖ కార్యాలయాలకు చేరాయి. ఆ తర్వాత జారీ అయిన కార్డులను కూడా పంపించే అవకాశాలు ఉన్నాయని ఆ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. రేషన్‌కార్డుల జారీ, కుటుంబ సభ్యుల పేర్లను చేర్పు, మార్పుల ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని మంత్రులు, అధికారులు పేర్కొంటున్నారు. చాలా మంది ఉమ్మడి కుటుంబాలకు చెందినవారు వారి పేర్లను పాత రేషన్? కార్డుల నుంచి తొలగించాలని అప్లికేషన్లు పెట్టుకుంటున్నారు. పేర్లు తొలగించిన వెంటనే కొత్త రేషన్? కార్డులకు అప్లికేషన్లను చేస్తున్నారు. మొన్నటి వరకు పాత కార్డుల్లోంచి పేర్లను తొలగించడానికి చాలా మంది అస్సలు అంగీకరించలేదు. దరఖాస్తులు చేసుకున్న వారికి వెంటనే కొత్తకార్డులు జారీ కావడంతో ఒకరిని చూసి ఒకరు ఇలా చాలా మంది

- మిగతా3లో



### కల్తీకల్లు మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం ఇవ్వాలి

- రూ.10 లక్షలు, బాధితులకు రూ.లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలి
- "కల్తీ కల్లు ఘటనలో అనధికారికంగా ఆరుగురు మృతి
- ఒకటి రెండు సీసాల కల్లు తాగిన వారి కిడ్నీలు దెబ్బతిన్నాయి
- భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు

## మీకు మేం ముఖ్యమో? కొండా ఫ్యామిలీ ముఖ్యమో? తేల్చుకోండి?



- మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిపై చర్యలు తీసుకోవాలంటూ వరంగల్ కాంగ్రెస్ నేతలు అధిష్ఠానం వద్ద పట్టుబడుతున్నారు.
- ఈ సమావేశంలో కొండా మురళిపై చర్యలు తీసుకోవాల్సిందేనని క్రమశిక్షణ కమిటీకి తేల్చిచెప్పారు
- 'క్రమశిక్షణ కమిటి ముందుకు రావాలి అంటేనే అవమానంగా ఉంది
- తిట్లు తిన్నది మేము.. కమిటి కూడా మమల్ని పిలిచింది

హైదరాబాద్

తమపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిపై చర్యలు తీసుకోవాలంటూ వరంగల్ కాంగ్రెస్ నేతలు అధిష్టానం వద్ద పట్టుబడుతున్నారు. ఇదే అంశాన్ని క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి వద్ద ప్రస్తావించిన నేతలు.. మీకు మేం ముఖ్యమో? కొండా ఫ్యామిలీ ముఖ్యమో? తేల్చుకోవాలని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. జులై10 గాంధీ భవన్‌లో కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీ సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో కొండా మురళిపై చర్యలు తీసుకోవాల్సిందేనని క్రమశిక్షణా కమిటీకి తేల్చిచెప్పారు. 'క్రమశిక్షణ కమిటి ముందుకు రావాలి అంటేనే అవమానంగా ఉంది. తిట్లు తిన్నది మేము.. కమిటి కూడా మమల్ని పిలిచింది అంటే ఎలాంటి సంకేతం ఇవ్వాలనుకుంటున్నారని ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. కొండా మురళీపై చర్యలు తీసుకోవాల్సిందే. లేదంటే మాకు కూడా ఫ్రీ హ్యాండ్ ఇవ్వండని క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవికి

- మిగతా3లో



### 100 ఏళ్లైనా.. ఏఐతో ఆ స్థానాలను భర్తీ చేయడం సాధ్యం కాదు

- ఏఐ కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగుల్లో అభద్రతా భావం పెరిగిపోయింది
- వచ్చే 100 ఏళ్లైనా ప్రోగ్రామర్లను ఏఐ భర్తీ చేయలేదు
- అంతేకాదు కోడింగ్ పైనా ఏఐ ప్రభావం ఉండదు
- 'కృత్రిమ మేధ అనేది ప్రోగ్రామింగ్ రంగంలో మనిషికి ప్రత్యామ్నాయం కాలేదు.
- మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్



### సీఎంగా ఐదేళ్ల పాటు తానే కొనసాగుతా

- 'కుర్చీ ఇప్పుడు ఖాళీగా లేదు' అని ఆయనే అన్నారుగా..
- నాయకత్వం రొటేషన్‌పై పార్టీ హైకమాండ్ టైమ్‌లైన్ లేదా సూచనలు ఏమీ చేయలేదు
- రెండున్నర సంవత్సరాల అంశాన్ని ఎవరూ నిర్ణయించలేదు
- కర్ణాటక సీఎం సిద్ధరామయ్య



### గుండెపోటు భయాలు.. ఆ ఒక్క ఆస్పత్రికే వేలమంది క్యూ!

- కర్ణాటక హసన్ జిల్లాలో 40 రోజుల వ్యవధిలో 23 మంది మరణించారు.
- దేశంలో నిత్యం ఏదో ఒక మూల హఠాన్మరణం ఘటన చోటు చేసుకుంటోంది
- హార్ట్ ఎటాక్, కార్డియాక్ అరెస్టులతోనే వాళ్లు చనిపోతున్నారని డాక్టర్లు సైతం నిర్ధారిస్తున్నారు

## కూకట్‌పల్లి కల్తీ కల్లు కాటుకు ఐదుగురు బలి

- నిమ్స్ ఆసుపత్రిలో మరో 31 మంది చేరిక!
- కల్లు తాగిన కొద్దిసేపటికే బాధితులు వాంతులు చేసుకోవడం ప్రారంభించారు
- బాధితుల్లో ఎక్కువ మంది తరచూ కల్లు తాగుతుండడంతో వికారం వల్ల ఇలా జరిగి ఉంటుందని భావించారు
- కానీ పరిస్థితి విషమించడంతో మరుసటి రోజు ఉదయం ఆసుపతుల్లో ఒక్కొక్కరుగా చేరడం ప్రారంభించారు



హైదరాబాద్

కూకల్‌పల్లిలో కలకలం రేపిన కల్తీ కల్లు వ్యవహారంలో మృతుల సంఖ్య ఐదుకు చేరింది. సోమవారం రాత్రి కూకట్‌పల్లి, కెపీహెచ్‌బీలకు చెందిన 5 కల్లు కాంపౌండ్లలో కల్తీ కల్లు సేవించి ఐదుగురు మరణించారు. మరో 31 మంది ఆసుపత్రి పాలయ్యారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. మృతుల్లో శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన తాపీమేస్త్రీ సీతారాం (47), హైదర్‌నగర్‌కు చెందిన గృహిణి స్వరూప (61) ఉన్నారు. కూకట్‌పల్లిలో మరణించిన మరో ముగ్గురి పేర్లను పోలీసులు వెల్లడించలేదు. వీరు సేవించిన కల్లులో క్రియాటిన్ స్థాయిలు భారీగా పెరగడం వల్లనే మరణాలు సంభవించినట్లు దర్యాప్తులో తేలింది.

- మిగతా3లో



### మా చరిత్రను తొలగిస్తే ఇక మేమెవరం?

- ప్రధాని మోదీకి కేటీఆర్ ట్వీట్
- బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు మాధవ్ బహుమతిగా ఇచ్చిన మ్యాపులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ని మాత్రమే చూపించడం దారుణం
- తెలంగాణ అస్తిత్వాన్ని భౌగోళిక గుర్తింపుని గుర్తించకపోవడం బీజేపీ అధికారిక విధానమా?

హైదరాబాద్

భారతదేశ చిత్రపటం నుంచి తెలంగాణను తొలగించడం ఏంటని ప్రశ్నించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెండ్ కేటీఆర్. బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు మాధవ్ బహుమతిగా ఇచ్చిన మ్యాపులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ని మాత్రమే చూపించడం దారుణమన్నారు కేటీఆర్. ఇలా తమ చరిత్రను తొలగిస్తే ఇక

- మిగతా3లో



### ఈ టైంలో సవరణ ఎందుకు..

- బీహార్ ఓటర్ల జాబితా కేసులో సుప్రీం ప్రశ్న
- ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చట్టబద్ధంగా జరుగుతున్న విషయాన్ని అంగీకరిస్తున్నామని, కానీ ఎన్నికలకు ముందే ఎందుకు ఈ ప్రక్రియను చేపడుతున్నారు
- ఓటర్ల జాబితా నుంచి పేర్లు కోల్పోయిన వారికి.. తమ పేర్లను జోడించేందుకు సమయం ఉండదు

# స్టాలిన్ చొరవ.. సమసిన మారన్ బ్రదర్స్ గొడవ!



తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ మరోసారి చక్రం తిప్పారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు తలనొప్పిగా మారిన కుటుంబ వివాదాన్ని చక్కదిద్దారు. డీఎంకే పార్టీకి ఇబ్బందికరంగా మారిన మారన్ సోదరుల ఆస్తి గొడవకు ముగింపు పలికారు. సరైన సమయంలో కల్పించుకుని అన్నదమ్ముల వివాదాన్ని పరిష్కరించారు. తమ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న ద్రవిడర్ కజగం అధ్యక్షుడు కె వీరమణి, హిందూ దినపత్రిక మాజీ సంపాదకుడు ఎన్ రామ్ సహాయంతో మారన్ సోదరుల మధ్య సయోధ్య కుదిర్చారు. మారన్ కుటుంబంతో పాటు డీఎంకేలోనూ అలజడి రేగకుండా కాచుకున్నారు.

**భారీగా దయా'నిధి'**

ఆస్తుల్లో తనకు రావాల్సిన వాటా కోసం అన్న కళానిధి మారన్‌పై కోర్టుకెక్కిన డీఎంకే ఎంపీ దయానిధి మారన్‌కు భారీగానే నిధి దక్కినట్టు తెలుస్తోంది. దాదాపు రూ. 800 కోట్ల నగదు.. అంతే విలువైన చెన్నైలోని ఎలైట్ బోట్ క్లబ్ ప్రాంతంలో ఎకరం భూమిని పొందారని మారన్ కుటుంబం, డీఎంకే ఉన్నత వర్గాలు వెల్లడించినట్టు 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' తెలిపింది. మొత్తానికి దయానిధి మారన్ తాను అనుకున్నది సాధించారని సన్నిహిత వర్గాలు గుసగసలాడుతున్నాయి. ఎందుకంటే ఆస్తుల వివాద పరిష్కారానికి తనకు రూ. 1500 కోట్లు ఇవ్వాలని అంతకుముందు ఆయన డిమాండ్ చేసినట్టు తెలిసింది.

**అసలేంటి గొడవ?**

తన అన్నయ్య కళానిధికి జూన్ ప్రారంభంలో దయానిధి లీగల్ నోటీసు పంపడంతో మారన్ సోదరుల వివాదం బయట ప్రపంచానికి తెలిసింది. సన్ టీవీ నెట్‌వర్క్ షేర్లను అక్రమంగా తన పేరు మీద బదలాయించుకున్నారని దయానిధి ఆరోపించారు. సన్ టీవీ నెట్‌వర్క్ ఒక ప్రైవేట్ కంపెనీగా ఉన్నప్పుడు.. మోసపూరిత వాటా కేటాయింపులు, కార్పొరేట్ దుష్పరిపాలన, ఏకపక్ష నిర్ణయాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ అన్నపై దావా వేశారు. అయితే దయానిధి రూ.1500 కోట్లు చెల్లించాలని కోరగా, కళానిధి రూ.500 కోట్లు మాత్రమే ఇస్తానని చెప్పడంతోనే ఆస్తుల గొడవ రచ్చకెక్కిందని సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. కాగా, తనపై తమ్ముడు చేసిన ఆరోపణలను కళానిధి కొట్టిపారేశారు. జూన్ 20న స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు అధికారికంగా వివరణ ఇచ్చారు. పబ్లిక్ లిస్టింగ్‌కు ముందు సన్ నెట్‌వర్క్ కంపెనీకి చెందిన లావాదేవీలన్నీ చట్టబద్ధంగానే జరిగాయని తెలిపారు. వ్యక్తిగతంగానే తనపై తప్పుడు ఆరోపణలు చేశారని పేర్కొన్నారు.

**స్టాలిన్ చొరవ.. సమసిన గొడవ**

మారన్ సోదరుల మధ్య ఆస్తుల వివాదం ముదిరి పాకాన పడక ముందే పరిష్కరించాలని భావించిన సీఎం స్టాలిన్.. వారిద్దరి మధ్య సయోధ్య కుదర్చడానికి స్వయంగా రంగంలోకి దిగారు. తాను చేసిన ప్రయత్నం విఫలం కావడంతో ఆయన రూటు మార్చారు. తమ కుటుంబానికి అత్యంత సన్నిహితులైన వీరమణి, ఎన్. రామ్‌లతో మంత్రాంగం నడిపించారు. ఇందులో భాగంగా మూడు దఫాల చర్చలు జరిగాయని.. వాటిలో రెండు వ్యక్తిగతంగా, ఒకటి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగాయి. అయితే అన్నదమ్ముల మధ్య ఒప్పందం కుదిరిన తర్వాత ఈ చర్చలు జరిగినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. 'మొదట మారన్ కుటుంబానికి వీరమణి ఫోన్ చేశారు. ఆ తర్వాత ఇతరులు కూడా చేరారు. జూన్ చివరి వారం నుంచి జూలై మొదటి వారం వరకు మూడు రౌండ్ల చర్చలు జరిగాయి. వివాదం గురించి ఇరు వర్గాలు మీడియాతో మాట్లాడకుండా ఉండాలని, సమస్య పరిష్కార దిశగా ముందుకు సాగాలని మధ్యవర్తులు సూచించార'ని ఆ వర్గాలు తెలిపాయి. ఈ వివాదం కారణంగా డీఎంకే, మారన్ కుటుంబానికి ప్రతిష్టకు కలిగే భంగం.. ఎక్కువ కాలం వ్యాజ్యం కొనసాగడం వల్ల కలిగే నష్టం, కోర్టు ఖర్చుల గురించి కూడా చర్చల్లో పెద్దలు ప్రస్తావించినట్టు సమాచారం.

**వారిద్దరే ఎందుకు?**

మారన్ సోదరుల ఆస్తుల గొడవ పరిష్కారానికి ఎంకే స్టాలిన్ వ్యూహాత్మకంగా రాజకీయ కురువ-ద్ధుడైన వీరమణి, ప్రఖ్యాత జర్నలిస్ట్ ఎన్. రామ్‌లను ఎంచుకున్నారు. ఈ డిసెంబర్‌లో 93వ ఏట అడుగుపెట్టనున్న వీరమణి తమిళ రాజకీయాల్లో అత్యంత సీనియర్ నాయకుడు. అంతేకాదు ద్రవిడ ఉద్యమంలో గౌరవనీయమైన వ్యక్తిగా ఆయన గుర్తింపు ఉంది. ఇంకో కీలక అంశం ఏమిటంటే సన్ నెట్‌వర్క్‌తో ఆయన ఎటువంటి ఆర్థిక లావాదేవీలు లేవు. స్టాలిన్ కుటుంబానికి మాత్రం ఇందులో 20 శాతం వాటా ఉంది. మారన్ కుటుంబానికి బంధువైన సీనియర్ జర్నలిస్ట్ ఎన్ రామ్ సైద్ధాంతికంగా డీఎంకేకు దగ్గరగా ఉన్నారు. మీడియాలో విశ్వసనీయత ఆధారంగా మధ్యవర్తిత్వానికి ఆయనను స్టాలిన్ ఎంచుకున్నారు. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ వివాదం పార్టీకి తలనొప్పిగా మారే అవకాశం ఉందన్న భావనతో పరిస్థితిని చక్కదిద్దడానికి స్టాలిన్ జోక్యం చేసుకున్నారని డీఎంకే నేత ఒకరు వెల్లడించారు.

**వేర్వేరు రంగాల్లో..**

కళానిధి, దయానిధి తండ్రి దివంగత మురసోలి మారన్ కరుణానిధి మేనల్లుడు. డీఎంకే పార్టీ అండతో ఆయన పలు పర్యాయాలు కేంద్ర మంత్రిగా పనిచేశారు. ఆయన బతికున్నంత కాలం మారన్ కుటుంబంలో ఎటువంటి పొరపొచ్చాలు లేవు. ఇద్దరు కుమారులు వేర్వేరు రంగాల్లోకి ప్రవేశించి ముందుకెళ్లారు. కళానిధి 1993లో సన్ టీవీని ప్రారంభించి ప్రాంతీయ టెలివిజన్ మార్కెట్‌లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. దయానిధి మారన్ తండ్రి వారసత్వాన్ని ఉపయోగించుకుని రాజకీయాల్లోకి ప్రవేశించి 2000లో కేంద్ర టెలికాం మంత్రి అయ్యారు.

**అక్కడి నుంచే మొదలు..**

మారన్ కుటుంబ వార్తాపత్రిక దినకరన్ కార్యాలయంపై 2007లో డీఎంకేలోని ఎంకే అళగిరి మద్దతుదారులు దాడికి పాల్పడడం అప్పట్లో సంచలనంగా మారింది. స్టాలిన్‌ను కరుణానిధి రాజకీయ వారసుడిగా పేర్కొంటూ దినకరన్ పేపర్‌లో రావడంతో కోపోద్రిక్తులైన అళగిరి మద్దతుదారులు హింసాత్మకంగా స్పందించారు. పెద్ద కొడుకునైన తనను కాదని స్టాలిన్‌ను రాజకీయ వారసుడిగా వర్ణించడంతో అళగిరి అగ్గిమీద గుగ్గిలమయ్యారు. అప్పటి నుంచి వీరిద్దరి మధ్య దూరం కొనసాగుతోంది. తాజాగా మారన్ సోదరులు ఆస్తుల కోసం కోర్టుకెక్కడం తమిళ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్ అయింది.

# గుండెపోటు భయాలు.. ఆ ఒక్క ఆస్పత్రికే వేలమంది క్యూ!



గుండె సమస్యలతో ఉన్నట్లుండి కుప్పకూలి చనిపోతున్న ఉదంతాలు నిత్యం చూస్తున్నాం. కర్ణాటక హసన్ జిల్లాలో 40 రోజుల వ్యవధిలో 23 మంది మరణించారు. ఈ కథనాలు జనాలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. అందునా 25-40 మధ్యవయసున్న వాళ్లే ఎక్కువగా ఉండడం తీవ్ర చర్చనీయాంశమైంది. దేశంలో నిత్యం ఏదో ఒక మూల హఠాన్మరణం ఘటన చోటు చేసుకుంటోంది. అప్పటిదాకా సంతోషంగా ఉన్న వ్యక్తులు, ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేని వ్యక్తులు.. ఒక్కసారిగా కుప్పకూలిపోయి ప్రాణం విడుస్తున్నారు. హార్ట్ ఎటాక్, కార్డియాక్ అరెస్టులతోనే వాళ్లు చనిపోతున్నారని డాక్టర్లు సైతం నిర్ధారిస్తున్నారు. దీంతో కొందరు ఎలాంటి లక్షణాలు లేకున్నా పోటు తప్పదని అంచనాకి వస్తున్నారు. ఈ క్రమంలో.. ముందస్తుగా గుండె పరీక్షలు చేయించుకుంటున్నారు. కర్ణాటక మైసూర్‌లోని ప్రముఖ జయదేవ ఆస్పత్రికి గత మూడు నాలుగు రోజుల నుంచి వేలమంది జనం క్యూ కట్టారు. ఓపీ కోసం వేకువ జాము నుంచే ఆస్పత్రి వద్ద పడిగాపులు పడుతున్నారు. క్యూ లైన్‌లలో కిక్కిరిసిపోయి కనిపిస్తున్నారు. మైసూర్‌తో పాటు బెంగళూరు బ్రాంచ్ ముందు కూడా ఇదే పరిస్థితి. జయదేవ ఆస్పత్రి ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే అటానమస్ ఆస్పత్రి.

అయితే మీడియా కథనాలతో, సోషల్ మీడియా ప్రచారాలతో ఆందోళన చెందవద్దని జయదేవ ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ కేఎస్ సదానంద ప్రజలకు సూచిస్తున్నారు. "జనాలు అంతా ఒక్కసారిగా ఇక్కడికి ఎగబడినంత మాత్రాన.. సమస్య పరిష్కారం కాదు. కేవలం పరీక్షలు చేసుకున్నంత మాత్రాన ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఇలాంటి ఊహాగానాలకు అతిగా స్పందించొద్దు. మీరు ఆస్పత్రులకు ఎగబడడం వల్ల.. అత్యవసర పరిస్థితి ఉన్న రోగులకు చికిత్సలో అంతరాయం కలగవచ్చు. కేవలం వైద్య పరీక్షలు చేయించుకున్న మాత్రాన సమస్య పరిష్కారం కాదు. మంచి ఆహారం తీసుకుంటూ నిత్యం వ్యాయామాలు చేస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి" అని సూచించారాయన. హసన్ మరణాలపై ఆందోళన వ్యక్తం చేసిన కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య.. వీటిపై విచారణకుత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ తాజాగా నివేదికను సమర్పించింది కూడా. అదే సమయం కోవిడ్ వ్యాక్సిన్‌ల పనితనం గురించి ఆయన అనుమానాలు వ్యక్తం చేయగా.. కేంద్ర ఆరోగ్య శాఖ పలు అధ్యయనాలను ప్రస్తావిస్తూ ఆ ఆరోపణలను కొట్టిపారేసింది.

# ఇందిరాగాంధీపై శశిథరూర్ సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందిరా గాంధీ హయాంలో విధించిన ఎమర్జెన్సీని చీకటి అధ్యాయంగా అభివర్ణిస్తూ.. దాని నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలు అంటూ ఓ విమర్శనాత్మక వ్యాసాన్ని రాశారాయన. ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయం. ఆ చీకటి అధ్యాయం నుంచి నేర్చుకోవాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయి. ఎమర్జెన్సీ కాలంలో స్వేచ్ఛను హరించారు. ప్రజాస్వామ్యాన్ని అణచివేసే ప్రయత్నం చేశారు.. అంటూ ఎమర్జెన్సీకి యాభై ఏళ్లు పూర్తైన సందర్భంగా "ప్రాజెక్టు సిండికేట్" అనే వెబ్‌సైట్‌లో ఆయన తన అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఓ ఆర్టికల్ రాశారు. దేశంలో అంతర్గత గందరగోళాన్ని తొలగించడానికి, బయటి నుంచి వచ్చే ముప్పును ఎదుర్కోవడానికి ఎమర్జెన్సీలాంటి కఠినమైన నిర్ణయం తప్పనిసరి అని ఆమె(ఇందిరాగాంధీని ఉద్దేశించి..) భావించారు. కానీ, ఈ విధానాలు ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేశాయి, అణచివేతతో కూడిన స్థితిలోకి ప్రజలను నెట్టివేశాయి అని పేర్కొన్నారాయన. అయితే స్వేచ్ఛను అణచివేసే చర్యలు ఎంత ప్రమాదకరమో, ప్రజల జీవితాలపై ఎంత తీవ్ర ప్రభావం చూపవచ్చో అంటూ నాటి ఇందిరా గాంధీ ప్రభుత్వ విధానాలను ప్రస్తావిస్తూ ఆయన పలు విమర్శలు చేశారు. 21 నెలలపాటు పౌర హక్కులను హరించి వేశారు. సంజయ్ గాంధీ నేతృత్వంలో బలవంతపు వాసెక్టమీ కార్యక్రమాలు.. పేద ప్రాంతాల్లో అమలయ్యాయి. ఢిల్లీలోని స్లమ్ ప్రాంతాలు కూల్చివేయబడ్డాయి, వేలాది మంది నిరాశ్రయులయ్యారు. న్యాయవ్యవస్థ ఒత్తిడికి లోనై, హేబియస్ కార్పస్ హక్కును కూడా నిలిపివేసింది. ఈ చర్యలు "అత్యధిక అధికారాన్ని" ఎలా దుర్వినియోగం చేయవచ్చో చూపించాయి. ఫలితంగా.. ప్రజలు 1977 ఎన్నికల్లో ఇందిరా గాంధీని తిరస్కరించి ప్రజాస్వామ్యాన్ని తిరిగి స్థాపించారు అని తన వ్యాసంలో థరూర్ పేర్కొన్నారు. ఎమర్జెన్సీని కేవలం భారత చరిత్రలోని చీకటి అధ్యాయంగా గుర్తుపెట్టుకోవడం కాకుండా, దాని నుంచి పాఠాలను నేర్చుకోవాలి. ప్రజాస్వామ్యం అనేది అది అపురూపమైన వారసత్వం. దానిని నిరంతరం పోషిస్తూ.. పరిరక్షించుకోవాలి. ఈ విషయం ప్రజలందరికీ ఎప్పటికీ గుర్తుండేలా చేయాలి. చరిత్ర మళ్లీ పునరావృతం కాకుండా.. స్వేచ్ఛను నిలుపుదాం అంటూ వ్యాసం ముగించారాయన. 2020లో.. జీ23 పేరిట విడుదలైన లేఖ కాంగ్రెస్‌లో కలకలం రేపింది. శశిథరూర్ సహా 23 మంది సీనియర్ నేతలు 'కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం, స్థిరమైన నాయకత్వం' కోరుతూ లేఖ రాయడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఇది సోనియా గాంధీ కుటుంబానికి వ్యతిరేకంగా(మరీ ముఖ్యంగా అప్పటి రాహుల్ గాంధీ నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ..) తిరుగుబాటు లాగా భావించారంతా. అప్పటి నుంచి థరూర్‌కు, కాంగ్రెస్ అధిష్టానానికి గ్యాప్ మొదలైంది. తిరిగి.. 2022లో కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల సమయంలో ఈ గ్యాప్ మరోసారి బయటపడింది. శశిథరూర్ మల్లికార్జున ఖర్గేకు వ్యతిరేకంగా అధ్యక్ష పదవికి పోటీ చేశారు. ఖర్గే గెలిచినా, థరూర్‌కు 1,000కి పైగా ఓట్లు వచ్చాయి. అయితే పార్టీలో అంతర్గతంగా థరూర్‌కు మద్దతు ఉన్నట్లు ఈ ఎన్నిక స్పష్టం చేసింది. 2023-24.. శశిథరూర్ ఈ మధ్యకాలంలో తరచూ పార్టీ లైన్‌కు భిన్నంగా మాట్లాడారు. మరీ ముఖ్యంగా విదేశాంగ విధానాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో కలకలం రేపాయి. కొన్ని సందర్భాల్లో ఆయన ప్రధానమంత్రి మోదీని ప్రశంసించడం పార్టీ నేతల్లో అసంతృప్తికి దారి తీసింది. అదే సమయంలో థరూర్ అభిప్రాయాల ఆధారంగానే కాం?గ్రెస్‌పైకి బీజేపీ విమర్శలు ఎక్కుపెట్టింది. 2025లో.. ఆపరేషన్ సిందూర్ తర్వాత కాంగ్రెస్‌కే షాకిస్తూ ఆ పార్టీ ఎంపీ శశిథరూర్‌ను అఖిలపక్ష బృందంలో ఎంపిక చేసింది బీజేపీ. పలు దేశాల సమావేశాల్లో థరూర్ మోదీ నాయకత్వంపై ప్రశ్నలు గుప్పించారు. ఇది ఆయన కొందరు కాంగ్రెస్ నేతలతో సోషల్ మీడియా వేదికగా వాగ్వాదానికి కారణమైంది. విదేశాల నుంచి తిరిగి వచ్చాక పార్టీ అధిష్టానంతో విభేదాలున్నాయని అంగీకరిస్తూనే.. అవి నాలుగు గోడల మధ్య చర్చించుకునే విషయమని కేరళలో స్పష్టం చేశారు. ఆపై ది హిందూ కోసం ఆయన రాసిన ఓ కథనం.. ప్రధాని మోదీ శక్తి, చురుకుదనం భారతదేశానికి ప్రధాన ఆస్తి అంటూ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌కు మరింత ఆగ్రహం తెప్పించాయి. అయితే ఇవేవీ తాను బీజేపీలో చేరతాననే సంకేతాలు మాత్రం కాదని శశిథరూర్ తాజాగా స్పష్టత ఇచ్చారు. అయితే థరూర్‌పై చర్యలు ఉండబోవని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే ఇప్పటికే స్పష్టం చేశారు. ఈలోపే ఏకంగా ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీని తప్పుబడుతూ మరో వ్యాసం రాయడం తీవ్ర చర్చనీయాంశమైంది. దీనిపై కాంగ్రెస్ అధిష్టానం ఎలా స్పందిస్తుందో చూడాలి.

## 100 ఏళ్లైనా.. ఏఐతో ఆ స్థానాలను భర్తీ చేయడం సాధ్యం కాదు



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రస్తుతం ఎవరి నోట విన్నా ఇదే మాట. ఇప్పుడు ఇది సర్వాంతర్యామి అయిపోయింది. ఎలాంటి ప్రశ్నకైనా ఇట్టే సమాధానం ఇస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లోనూ ఏఐ విస్తరించింది. దీంతో ఏఐ వినియోగం భారీగా పెరిగిపోయింది. ఇది మంచి విషయమే అయినప్పటికీ.. ఏఐ కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగుల్లో అభద్రతా భావం పెరిగిపోయింది. చాలా కంపెనీలు తమ ఉద్యోగులకు లేఆఫ్‌లు ప్రకటించి.. వారి స్థానాల్లో ఏఐని వినియోగిస్తున్నారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఆందోళనల వేళ మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే 100 ఏళ్లైనా ప్రోగ్రామర్లను ఏఐ భర్తీ చేయలేదన్నారు. అంతేకాదు కోడింగ్ పైనా ఏఐ ప్రభావం ఉండదని చెప్పారు. ఓ ఇంటర్వ్యూలో బిల్‌గేట్స్ మాట్లాడుతూ.. 'కృత్రిమ మేధ అనేది ప్రోగ్రామింగ్ రంగంలో మనిషికి ప్రత్యామ్నాయం కాలేదు. కేవలం ఒక సహాయకారిగా మాత్రమే పనిచేస్తుంది. ప్రోగ్రామింగ్‌లో క్లిష్టమైన సమస్యగా భావించేదాన్ని క్రియేటివ్‌గా పరిష్కరించాల్సి ఉంటుంది. ప్రోగ్రామింగ్‌లో అది సవాలుతో కూడుకున్న విషయం. మానవ మేధస్సు లేని యంత్రాలు (ఏఐ) అలా చేయలేవు' అని బిల్‌గేట్స్ వ్యాఖ్యానించారు. అదేవిధంగా కోడింగ్ అంటే కేవలం టైపింగ్ చేయడం కాదని.. చాలా లోతుగా ఆలోచించాల్సి ఉంటుందని బిల్‌గేట్స్ తెలిపారు. ఈ మేరకు భవిష్యత్తులో కోడింగ్, ఎనర్జీ మేనేజ్‌మెంట్, బయాలజీ రంగాలకు ఆటోమేషన్ ముప్పు తక్కువేనని ఆయన అంచనా వేశారు.

## సీఎంగా ఐదేళ్ల పాటు తానే కొనసాగుతా



**ఇంటర్నెట్‌డెస్క్:** కర్ణాటకలో సీఎంగా ఐదేళ్ల పాటు తానే కొనసాగుతానని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తేల్చి చెప్పారు. ఓ ఆంగ్ల ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పుపై వస్తున్న ఊహాగానాలను ఆయన కొట్టిపారేశారు. డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిగా చేయడం కోసం తనను కాంగ్రెస్ హైకమాండ్ రాజీనామా చేయమని కోరినట్లు జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు. "సీఎంగా నేను ఐదేళ్లూ ఉంటాను. ఈ విషయాన్ని నేను ఎప్పుడో స్పష్టంగా చెప్పాను. జులై 2వ తేదీన కూడా దీనిపై ప్రకటన విడుదల చేశాను. ఆ సమయంలో డీకే శివకుమార్ కూడా అక్కడే ఉన్నారు. ఆయన కూడా పోటీదారే. అందులో తప్పు ఏముంది. 'కుర్చీ ఇప్పుడు ఖాళీగా లేదు' అని ఆయనే అన్నారు" అని పేర్కొన్నారు. నాయకత్వం రొటేషన్‌పై పార్టీ హైకమాండ్ టైమ్‌లైన్ లేదా సూచనలు ఏమీ చేయలేదని సిద్ధరామయ్య వెల్లడించారు. రెండున్నర సంవత్సరాల అంశాన్ని ఎవరూ నిర్ణయించలేదన్నారు. హైకమాండ్ నిర్ణయం తీసుకొంటే తమకు చెబుతుందని.. వాటిని తాము అమలుచేస్తామన్నారు. ఇక పార్టీ నాయకత్వంపై కాంగ్రెస్ రణ్‌దీప్ సుర్జేవాలా ఎటువంటి ప్రశ్నలు లేవనెత్తలేదన్నారు. డీకే శివకుమార్‌కు మద్దతు ఇచ్చే కొద్దిమంది ఎమ్మెల్యేలు ఉన్నారని అంగీకరించారు. తాను నేడు రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ కోరానని అయితే ఇప్పటివరకు దానిపై ఎలాంటి కన్ఫర్మేషన్ లేదని చెప్పారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఆరోగ్యకరంగానే ఉందని సిద్ధరామయ్య వివరించారు. నిధుల కొరత లేదని.. తగినన్ని నిల్వలు ఉన్నాయన్నారు. ఒకట్రెండ్ ఇబ్బందులు ఉండొచ్చని.. అంతమాత్రాన రాష్ట్ర ప్రభుత్వం దివాలా తీసినట్లు కాదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తోందని చెప్పారు. ముఖ్యంగా ఈడీ కాంగ్రెస్ నాయకులనే టార్గెట్ చేస్తోందని ఆరోపించారు. మరోవైపు ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిద్ధరామయ్య ప్రకటించిన అనంతరం తాను చేసేది ఏమీలేదని ఆ పీఠంపై కన్నేసిన డీకే శివకుమార్ నిర్వేదంతో వ్యాఖ్యలు చేశారు. తాను చేసిన ప్రయత్నాలు విఫలమైనా, ప్రార్థనలు విఫలం కాలేదని ఆయన పేర్కొన్నారు. రెండున్నరేళ్ల అనంతరం ముఖ్యమంత్రి పీఠం విషయంలో మార్పు ఉంటుందని కాంగ్రెస్ అధికారంలో వచ్చినప్పటినుంచి ప్రచారం జరుగుతోంది.

## ఈ టైంలో సవరణ ఎందుకు..



**న్యూఢిల్లీ:** బీహార్‌లో చేపడుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఎన్నికల సంఘాన్ని అత్యున్నత న్యాయస్థానం కఠినంగా ప్రశ్నించింది. ఈ టైంలో ఓటర్లకు చెందిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాల్సిన అవసరం ఏమి వచ్చిందని అడిగింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితా సవరణ అవసరం ఏంటని కోర్టు ప్రశ్నించింది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చట్టబద్ధంగా జరుగుతున్న విషయాన్ని అంగీకరిస్తున్నామని, కానీ ఎన్నికలకు ముందే ఎందుకు ఈ ప్రక్రియను చేపడుతున్నారని ఎన్నికల సంఘాన్ని జస్టిస్ సుధాన్షు దులియా ప్రశ్నించారు. మీరు చేపట్టే ప్రక్రియతో సమస్య లేదని, కేవలం ఈ సమయంలో ఎందుకు చేస్తున్నారన్నదే సమస్య అని కోర్టు పేర్కొన్నది. ఓటర్ల జాబితా నుంచి పేర్లు కోల్పోయిన వారికి.. తమ పేర్లను జోడించేందుకు సమయం ఉండదని కోర్టు తెలిపింది. ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితా సవరణ పేరుతో పేద ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆందోళన కూడా చేపట్టాయి. ఓటర్ల జాబితా సవరణ సమయంలో.. ప్రజల వద్ద ఉన్న ఆధార్, రేషన్ కార్డు,ఓటరు కార్డులను పరిగణలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఓటర్లను రీవెరిఫై చేసే సమయంలో ఈ మూడు కార్డులను గుర్తింపుగా తీసుకోవాలని కోర్టు సూచించింది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై స్టే విధించడం లేదని కోర్టు చెప్పింది. జూలై 28వ తేదీన మళ్లీ ఈ కేసులో విచారణ జరగనున్నది.

శుక్రవారం 11 జూలై 2025
అగ్నిధార

## తీగుల్ గ్రామంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి

# పలు ఆకస్మిక తనికీలు



**సిద్దిపేట :** జగదేవ్ పూర్ మండలంలోనీ తీగుల్ గ్రామంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పలు ఆకస్మిక తనికీలు నిర్వహించారు. తీగుల్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా తనికి చేశారు. డ్యూటీ డాక్టర్ లేరని ఆరా తియ్యగా వట్టిపల్లి గ్రామంలో మెడికల్ క్యాంపు కు వెళ్ళారని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. రోగులకు వైద్యం అందించడం డాక్టర్ ముఖ్యమైన విధి అని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్యులు రోజు 9 గంటలకే ఆసుపత్రిలో ఉంటూ రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, వైద్యం విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని, లోపల అన్ని పరికరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. అన్ని రిజిస్టర్ వెరిఫై చేశారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి అన్ని సదుపాయాలు పిఎచ్సి లో ఉంచుకోవాలని తెలిపారు. గత కొంత కాలంగా షార్ట్ సర్క్యూట్ వల్ల కరెంట్ కలెక్షన్ లేదని తెలుపగా విద్యుత్ శాఖ అధికారులు తాత్కాలికంగా కనెక్షన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు తెలిపారు. తరచూ పిహెచ్సి ని మండల అధికారులు పర్యటించి రోగులకు అందించే సేవలను తనిఖీ చేయాలని ఆదేశించారు. పీహెచ్ సీ ప్రాంగణం పరిసర ప్రాంతాల్లో చెట్లపొదులు తొలగించి శుభ్రంగా చేయాలని పంచాయతీ సెక్రెటరీ ఆదేశించారు.తీగుల్ గ్రామంలో నీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. వంట చేయడంలో ఆలస్యం, వాటర్ వృధాగా పోయిన పట్టించుకోవట్లేదని వంట సిబ్బంది నిర్లక్ష్యం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం రోజు వంట చేయట్లేదని ప్రిన్సిపల్ వంట సిబ్బందిపై కంప్లైంట్ చేయగా మెనూ ప్రకారం వండకపోతే విధుల్లో నుండి తొలగించాలని నిర్లక్ష పనులు సమాధానాలు తెలిపితే ఉపేక్షించేది లేదని ప్రిన్సిపల్ కి తెలిపారు. ఎంపీడీవో రోజు మానిటరింగ్ చెయ్యాలని ఈ రోజు మెనూ పాటించట్లేదని స్కూల్ రిజిస్టర్ లో రాసి ఆ రిపోర్ట్ ను డిఈఓ కీ పంపించాలని తెలిపారు.తీగుల్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం లో మెనూ ప్రకారం పెట్టట్లేదని ప్రిన్సిపల్ పై అగ్రహం వ్యక్తం చేశారు. పిల్లల పట్ల సహృదయ భావంతో వెలగాలని తన సొంత పిల్లల్లాగా చూసుకోవాలని తెలిపారు. నాలుగో తరగతిలో ఏకలవ్య పాఠం గూర్చి పిల్లలను పలు ప్రశ్నలు అడిగారు. గురువులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని చదవాలని సబ్జెక్టును అర్థం చేసుకోవాలని సూచించారు. రిజిస్టర్ లో మెనూ పాటించట్లేదని రిపోర్టు రాయాలని ఎంపీడీవోకు సూచించారు. 21 సంవత్సరాల నుండి టీచర్ గా పనిచేసి పదవీ విరమణ పొందిన బాల్ రెడ్డి ఇంకను పాఠశాలలో బోధిస్తున్నందుకు భావితరాలకు మీరు ఒక ఆదర్శమని వారిని అభినందించారు.తిగుల్ గ్రామంలోనీ అంగన్వాడీ కేంద్రం-1 నీ జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మెనూ ప్రకారం అంగన్వాడి పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు భోజనం అందించాలని ఆయాకు తెలిపారు. రిజిస్టర్ వెరిఫై చేశారు. పిల్లలను ప్రేమగా చూడాలని పూర్వ ప్రాథమిక పాఠశాల లో అందించాల్సిన పాటలు, చాట్స్ ఇలా అన్ని యాక్టివిటీస్ పిల్లలతో చేయించాలని టీచర్ కి తెలిపారు.కలెక్టర్ వెంట తహసిల్దార్ నిర్మల, ఎంపీడీవో రామిరెడ్డి, పోలీసు మరియు గ్రామపంచాయతీ అధికారులు తదితరులు ఉన్నారు.

# సమ్మెతో సింగరేణి 76 కోట్ల నష్టం



**కరీంనగర్ :** కరీంనగర్ లో సింగరేణి కార్మికులు సమ్మెకు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఒకరోజు టోకెన్ సమ్మె చేపట్టనున్నారు. కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు ఈ సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ సమ్మె కారణంగా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి బ్రేక్ పడనుంది. ఒక్కరోజు సమ్మెతో దాదాపు 76 కోట్ల రూపాయల విలువ చేసే బొగ్గు ఉత్పత్తికి నష్టం కలగనుంది.కేంద్ర ప్రభుత్వం విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలన్నీ ఒక్కరోజు టోకెన్ సమ్మెకు పిలుపునిచ్చాయి. ఇందులో భాగంగా సింగరేణిలోనూ సమ్మెకు పిలుపునిచ్చాయి. ఇప్పటికే కార్మిక సంఘాలన్నీ సింగరేణిలో సమావేశం నిర్వహించారు. ఒక్కరోజు సమ్మె విజయవంతం కోసం కార్మిక సంఘాలన్నీ గేట్ మీటింగ్ నిర్వహించాయి. విస్తృతంగా ప్రచారం చేశాయిమార్చి 20న సమ్మె చేయాలని అనుకున్నా.. యుద్ధం కారణంగా ఈ సమ్మె వాయిదా పడింది. గేట్ మీటింగ్ ల ద్వారా కార్మిక సంఘాలన్నీ విస్తృతంగా ప్రచారం చేశాయి. ఒక్కరోజు సమ్మెతో సింగరేణిపై పెనుభారం పడనుంది. దీంతో సమ్మెకు వెళ్లొద్దని సింగరేణి యాజమాన్యం కోరుతోంది. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సమ్మెకు వెళ్తామని కార్మిక సంఘాలు చెబుతున్నాయి.సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఐదు జాతీయ సంఘాల్లో నాలుగు ంమెజఅ, ఎఔజఅ, అమెజఅ, ఊఓూ.. సమ్మెకు మద్దతు తెలిపాయి. బీజేపీ అనుబంధ సంఘం ఃఓూ మాత్రం సమ్మెకు దూరంగా ఉంది. బీఆర్ఎస్ కు అనుబంధంగా ఉన్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కూడా సమ్మెకు మద్దతు తెలిపింది. విప్లవ కార్మిక సంఘాలు సైతం సింగరేణి సమ్మెకు మద్దతు ప్రకటించాయి. కార్మికుల హక్కులు రక్షించుకోవాలంటే సమ్మెలో కచ్చితంగా పాల్గొనాలని కార్మిక సంఘాలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. రేపటి సమ్మెను విజయవంతం చేసే దిశగా కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా, ముమ్మరంగా ప్రచారం చేశాయి.సమ్మె చేస్తే సింగరేణిపై పెను భారం పడే అవకాశం ఉంది. ఒక్కరోజు సమ్మెతో దాదాపు 76 కోట్ల రూపాయల విలువైన బొగ్గు ఉత్పత్తికి నష్టం జరుగుతోంది. సమ్మెలో పాల్గొనే కార్మికవర్గానికి కూడా వేతన రూపంలో కొంత నష్టం జరుగుతుంది. దాదాపు 13 కోట్లు నష్టపోవాల్సి వస్తుంది. ఒక్కరోజు సమ్మెతో 1.92 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడుతుంది. ఈ రకంగా సింగరేణిపై పెను భారం పడుతుంది కాబట్టి.. ఎట్టి పరిస్థితుల్లో కార్మిక వర్గం సమ్మెలో పాల్గొనకుండా యాజమాన్యానికి సహకరించాలని, ఉత్పత్తిపై ఫోకస్ చేయాలని సింగరేణి యాజమాన్యం చెబుతున్నా.. కార్మిక సంఘాలు మాత్రం ససేమిరా అంటున్నాయి.

# సిగాచి పరిశ్రమ మరిన్ని కష్టాలు



**హైదరాబాద్ :** పాశమైలారంలోని సిగాచీ రసాయన పరిశ్రమలో ప్రమాదానికి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని ప్రాథమిక విచారణలో తేలింది. నిన్న నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ బృందం కూడా పరిశీలించి ఇదే రకమైన అనుమానాలను వ్యక్తం చేసింది. ఎన్ఎండీఏ బృందం పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమను పరిశీలించిన అనంతరం ప్రమాదం జరిగిన స్థలంతో పాటు ఇంత మంది మరణానికి గల కారణాలను కూడా తెలుసుకునే ప్రయత్నం చేసింది. సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మొత్తం 44 మంది మరణించారు. ఇంత పెద్ద దుర్ఘటన ఫార్మా పరిశ్రమ చరిత్రలోనే లేకపోవడంతో షనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ బృందం కూడా రంగంలోకి దిగింది. రసాయన పరిశ్రమలను ఎలా నిర్వహణ చేస్తున్నారో అక్కడ పనిచేసిన అధికారులను అడిగి తెలుసుకుంది. వారిని ప్రశ్నలతో ఉక్కిరి బిక్కిరి చేసింది. ఇప్పటికే మరణించిన కార్మికుల కుటుంబాలు పాత కాలం మిషనరీని వాడుతున్నారని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఆ దిశగా కూడా విచారణ చేపట్టింది. రసాయన పరిశ్రమల్లో ఎప్పటి కప్పుడు యంత్ర సామగ్రిని ఆధునికీకరించాల్సిన అవసరం ఉన్నప్పటికీ యాజమాన్యం నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ ఇంత పెద్ద ప్రమాదానికి కారణమయిందని ప్రాథమికంగా అభిప్రాయపడినట్లు తెలిసింది. ప్రమాదానికి రియాక్టర్ పేలడమే కారణమని తొలుత భావించినా మరేదైనా కారణం ఉందా? అన్న కోణంలో కూడా షనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ బృందం దర్యాప్తు చేసింది. అధికారులను విచారించిన మీదట సిగాచీ పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగినట్లు నిర్ధారించినట్లు .అధికారులు కూడా సక్రమంగా సమాధానాలు ఇవ్వకపోవడంతో వారికి ఉన్న అవగాహనపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి సంబంధించిన నివేదికను షనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ బృందం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమర్పించనుంది. ఇప్పటికే పరిశ్రమను మూడు నెలల పాటు మూసివేయడంతో మళ్లీ ప్రారంభిస్తే ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నది కూడా సూచిం చే అవకాశాలున్నాయి. ఇక సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో ఏడుగురు జాడ ఇంత వరకూ తెలియలేదు. శిధిలాల్లో లభ్య మైన మానవ శరీర భాగాలతో కుటుంబ సభ్యుల రక్తనమూ నాలతో డీఎన్ఏ పరీక్షలు నిర్వహించినప్పటికీ సరిపోలక పోవడంతో ఆ ఏడుగురు జాడ కోసం మాత్రం ఇంకా అన్వేషణ కొనసాగుతూనే ఉంది.

## కల్తీకల్లు మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం ఇవ్వాలి

**హైదరాబాద్:** కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.10 లక్షలు, బాధితులకు రూ.లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. "కల్తీ కల్లు ఘటనలో అనధికారికంగా ఆరుగురు మృతి చెందారు. ఒకటి రెండు సీసాల కల్లు తాగిన వారి కిడ్నీలు దెబ్బతిన్నాయి. కల్తీ కల్లులో సైకో ట్రాఫిక్ సబ్ స్టన్స్ కలిపినట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఎక్సైజ్ శాఖ కల్లు కాంపౌండ్ వారితో కుమ్మక్కైంది. ఈ ఘటన మొదటిసారి కాదు.. గతంలోనూ వెలుగు చూశాయి. ఎక్సైజ్ అధికారులు రోజూ కల్లు కాంపౌండ్‌లలో తనిఖీలు చేయాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వంచర్యలు తీసుకోవాలి" అని రామచందర్‌రావు అన్నారు

## 'మీకు మేం ముఖ్యమో? కొండా ఫ్యామిలీ ముఖ్యమో? తేల్చుకోండి?'

-మొదటిపేజీ తరువాయి

తేల్చి చెప్పారు.మీకు మేము ముఖ్యమో..కొండా ఫ్యామిలీ ముఖ్యమో తేల్చాలంటూ అధిష్టానికి ఎమ్మెల్యేలు సూచించారు. మరోవైపు,క్రమశిక్షణ కమిటీ సమావేశంపై మల్లు రవి మాట్లాడారు. వరంగల్ నేతల పంచాయితీపై చర్చిచాం. ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు వారి అభిప్రాయాలు చెప్పారు. వరంగల్ నేతలతో మరోసారి భేటీ అవుతామని అన్నారు. వరంగల్ కాంగ్రెస్‌లో చిచ్చు రాజేసిన కొండా మురళి కామెంట్స్ వివాదం వివాదం చిలికి చిలికి గాలివానలా మారింది. ఇప్పటికే తమను కించ పరుస్తూ కొండా మురళి చేసిన వ్యాఖ్యల వ్యవహారంలో ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ వరంగల్ కాంగ్రెస్ నేతలు అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. దీంతో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి.. వివాదంపై వివరణ ఇవ్వాలంటూ కొండా మురళికి నోటీసులు జారీ చేశారు. దీంతో క్రమశిక్షణ కమిటీకి వివరణ ఇవ్వాల్సిన కొండా మురళి ఊహించని విధంగా వ్యవహరించారు. గత నెలలో భారీ అనుచరగణంతో ర్యాలీగా గాంధీభవన్‌కు నేరుగా పీసీసీ క్రమశిక్షణ కమిటీతో సమావేశమ య్యారు. కమిటీ చైర్మన్ మల్లురవి, సభ్యులు శ్యాంమోహన్, జి.వి.రామకృష్ణ, కమలాకర్‌రావులతో గంటన్నరకు పైగా సమావేశమయ్యారు. ఆ సమావేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ఆయన ఆరు పేజీల లేఖను క్రమశిక్షణ కమిటీకి అందించారు. ఆ లేఖలో పేర్కొన్న అంశాలు ఇప్పుడు సంచలనంగా మారాయి. ఈ క్రమంలో.. వరంగల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్రమశిక్షణ కమిటీ సమావేశానికి హాజరు కావాలంటూ పార్టీ అధిష్టానం పిలుపునిచ్చింది. ఈ మేరకు ఇవాళ వరంగల్ నేతలు క్రమశిక్షణ కమిటీ సమావేశానికి హాజరయ్యారు.

## కూకట్‌పల్లి కల్తీ కల్లు కాటుకు ఐదుగురు బలి..

-మొదటిపేజీ తరువాయి

దేవదాస్, కృష్ణయ్యకు డయాలసిస్ చేయాలని నిర్ణయించారు. మరో బాధితుడు మోనప్పను వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనలో కల్తీ కల్లు నిర్వాహకులపై బాలానగర్ అబ్కారీ ఠాణాలో 5 కేసులు, కెపీహెచ్?బీ పోలీస్‌స్టేషన్‌లో 2 కేసులు నమోదయ్యాయి. చింతకిబ్ధి నగేష్ గౌడ్, బట్టి శ్రీనివాస్ గౌడ్, టి. శ్రీనివాస్ గౌడ్, కె. కుమార్ గౌడ్, తీగల రమేష్‌తోపాటు మరో ఇద్దరిని అరెస్ట్ చేసి, 5 కల్తీ కల్లు కేంద్రాలను ఎక్సైజ్ శాఖ సీజ్ చేసింది. దాదాపు 674 లీటర్ల కల్తీ కల్లును ధ్వంసం చేసింది. ఆదివారం, సోమవారం కల్లు తాగిన కొద్దిసేపటికే బాధితులు వాంతులు చేసుకోవడం ప్రారంభించారు. బాధితుల్లో ఎక్కువ మంది తరచూ కల్లు తాగుతుండడంతో వికారం వల్ల ఇలా జరిగి ఉంటుందని భావించారు. కానీ పరిస్థితి విషమించడంతో మరుసటి రోజు ఉదయం ఆసుపత్రుల్లో ఒక్కొక్కరుగా చేరడం ప్రారంభించారు. హైదర్‌నగర్ రాందేవ్‌రావు ఆసుపత్రిలో ఒకేసారి 15 మంది బాధితులు చేరారు. పరిస్థితి తీవ్రత గమనించిన అధికారులు మెరుగైన వైద్యం కోసం నిమ్స్‌కు తరలించారు. మృతుల్లో ఇద్దరికి శవపరీక్షలు నిర్వహించిన గాంధీ ఆసుపత్రి వర్గాలు కల్లులో ఆల్ప్రజోలం కలిపినట్లు తెలిపారు. %ఖీూా% నివేదికల వచ్చిన తర్వాతగానీ అసలు కారణం తెలుస్తుందని అన్నారు. నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల సంఖ్య 31కి చేరింది. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. రోగుల్లో కొందరు వెంటిలేటర్‌పై ఉండగా, ఆరుగురికి డయాలసిస్ చేస్తున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపారు. మరికొందరు ఫ్లూయిడ్ రిససిటేషన్ చేయించుకుంటున్నారు. మరోవైపు రసాయన కల్తీ కల్లును నిర్ధారించడానికి తెలంగాణ యాంటీ-నార్కోటిక్స్ బ్యూరో (%ు+ూచీదీ%) బాధితుల నుంచి మూత్ర నమూనాలను కూడా సేకరించింది. బుధవారం ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ రోగులను పరామర్శించారు. ఈ వ్యవహారంలో లింకులు ఉన్న సలు మద్యం డిపోలను అధికారులు సీజ్ చేసి, నమూనాలను ఎక్సైజ్ కెమికల్ ల్యాబ్, ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీకి పంపారు. వీరిపై ప్రభుత్వం క్రిమినల్ చర్యలు, లైసెన్స్ రద్దుకు ఉపక్రమించింది.

## మా చరిత్రను తొలగిస్తే ఇక మేమెవరం?

-మొదటిపేజీ తరువాయి

మేమెవరం? అని నేరుగా ప్రధాని మోదీకే ట్వీట్ చేశారు కేటీఆర్. తెలంగాణ అస్తిత్వాన్ని భౌగోళిక గుర్తింపుని గుర్తించకపోవడం బీజేపీ అధికారిక విధానమా? అని ప్రధాని నరేంద్ర మోదీని ప్రశ్నించారు కేటీఆర్. ఈ మేరకు పలు పశ్నలు సంధించారే కేటీఆర్. 'దశాబ్దాలపాటు తెలంగాణ సాంస్కృతిక గుర్తింపు కోసం, చరిత్రలో తమకు సరైన చోటు దక్కడం కోసం, ప్రత్యేక భౌగోళిక గుర్తింపు, ప్రత్యేక రాష్ట్రం కోసం ఎనలేని పోరాటాలు చేసింది తెలంగాణ గడ్డ. అయితే మీ పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు మా సాంస్కృతిక గుర్తింపుని అస్తిత్వాన్ని ప్రశ్నార్థకం చేసేలా భారతదేశ చిత్రపటాన్ని ఉపయోగించారు. బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ బహుమతిగా ఇచ్చిన మ్యాపులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ని మాత్రమే చూపించడం దారుణం. తెలంగాణ రాష్ట్రం అస్తిత్వాన్ని లెక్కచేయకుండా చేసిన చర్య మమ్మల్ని తీవ్రంగా బాధించింది. ఇది పూర్తిగా అనుచితమైంది. భారతదేశ చిత్రపటం నుంచి మా చరిత్రనే తొలగిస్తే మేమెవరం?, ఇది మీ పార్టీ అధికారిక అభిప్రాయమా?, లేదా ఈ చర్య కేవలం ఒక పొరపాటా అనే విషయంపై మీరు వెంటనే స్పష్టత ఇవ్వాలి. ఇది తెలంగాణ ప్రజల త్యాగాలు, రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటాలను, బలిదానాలను అగౌరవపరచడమే కాకుండా మా చరిత్రను నిర్లక్ష్యం చేసిన బిజెపి నేతలు క్షమాపణ చెప్పాలి. పొరపాటైతే, తెలంగాణ ప్రజలని అపహాస్యం చేసినందుకు మీ పార్టీ నాయకత్వం వెంటనే క్షమాపణ చెప్పాలి' అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## కొత్త రేషన్ కార్డుల పంపిణీకి రంగం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు పెట్టుకుంటున్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి డీఎస్‌వో మల్లికార్జున్‌బాబు మాట్లాడుతూ కొత్తగా దరఖాస్తులు పెట్టిన వారికి రేషన్‌కార్డుల పంపిణీపై ఇంకా స్పష్టత రాలేదని తెలిపారు. దృశ్య మాధ్యమ సమీక్షలో మాత్రం ఈ జులై 14వ తేదీ నుంచి కార్డులను పంపిణీ చేయాలని సూచించారని, ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి సమాచారం అందలేదని పేర్కొన్నారు. ఈ నెల 14 నుంచి పంపిణీకి అవకాశం : ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జారీ అయిన రేషన్ కార్డులను స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ కంటే ముందుగానే లబ్దిదారులకు పంపిణీ చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల సివిల్ సప్లైస్? డిపార్ట్?మెంట్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్?లో ఈ నెల 14వ తేదీ నుంచి కొత్త రేషన్‌కార్డుల పంపిణీకి తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అధికారిక సమాచారం ఇంకా రాకపోవడంతో నియోజకవర్గాల వారీగా కార్డులను విభజించి పంపిణీకి చేసేందుకు సిద్ధంగా ఉంచారు. కొత్త రేషన్? కార్డులను ఎమ్మెల్యేల చేతుల మీదుగా పంపిణీ చేయించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న మంత్రిమండలి సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై తుదినిర్ణయం వెలువడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తేదీలు ఖరారైన వెంటనే నియోజకవర్గాల వారీగా రేషన్ కార్డుల పంపిణీ కొనసాగుతుంది. స్థానిక ఎన్నికల నిర్వహిస్తారని గ్రామంలో వివిధ పార్టీల నేతలు పోటీ చేయడానికి ఇప్పటినుంచే సిద్ధమవుతున్నారు.

## సంపాదకీయం

# జనాభా నియంత్రణపై అవగాహన ఉందా?

నిర్ణీత ప్రాంతంలో నివసించే ఒకే జాతికి చెందిన జీవుల సమూహమే జనాభా. ఒక నిర్ణీత కాల వ్యవధిలో జనాభాలో వచ్చే జననాల సంఖ్యను జనన రేటు అంటారు. ఇందులో సమగ్ర జనన రేటు, విశిష్ట జనన రేటు, శక్త్యర్ధ జనన రేటు, జీవావరణ జనన రేటు అనే వివిధ లెక్కింపు విధానాలున్నాయి. అలాగే మరణాల రేటులో సమగ్ర, విశిష్ట, శక్త్యర్ధ, జీవావరణ మరణ రేట్లు ఉంటాయి. మరణాల రేటుకంటే జననాల రేటు ఎక్కువ ఉన్నపుడే ఆ జనాభ్యా పరిమాణం పెరుగుతుంది. రోజు రోజుకు పెరిగి పోతున్న జనాభా, తద్వారా తలెత్తే దుష్పరిణామాలను వివరించేందుకు, సమస్యలపై అవగాహన కలిగించేందుకు ఏటా జులై 11 న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదల, తగ్గుదలకు సంబంధించిన విషయాలుపై ప్రజలలో చైతన్యం కలిగించడానికి ఐక్యరాజ్య సమితి 1989లో దీనిని ప్రారంభించింది. 11-07- 1987న జన్మించిన ఒక శిశువుతో ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరింది. ఆరోజునే ప్రపంచ జనాభా దినంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. 1989 నుండి జులై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవంగా పాటిస్తున్నారు. ప్రపంచ జనాభాలో 40 శాతం మూడవ ప్రపంచ దేశాలైన ఇండియా, చైనాలలోనే ఉన్నారు. ప్రపంచ జనాభా ప్రతి సంవత్సరం 9 కోట్ల 20 లక్షలు అదనంగా పెరుగుతోంది. క్రీస్తు శకం 1000వ శతాబ్దంలో ప్రపంచ జనాభా కేవలం 40 కోట్లు మాత్రమే. 1850లలో మొదటిసారి జనాభా వందకోట్లను దాటింది. అక్కణ్నించి కేవలం 150 ఏళ్ల కాలంలోనే 650 కోట్లను దాటేసింది. వచ్చే యాభై ఏళ్లలో 900 కోట్లకు చేరుకుంటుందని అంచనా. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం 2024 కల్లా భారత్, చైనాల జనాభా 1.44 బిలియన్లుగా ఉంటుంది. అప్పటికే చైనా జనాభాను మించుతుంది. భారత దేశంలో 1872 నుంచి 2011 వరకు మొత్తం 15 పర్యాయాలు జనగణన చేశారు. 2011లో 15వ సారి 28 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాల్లో జనగణన నిర్వహించారు. అప్పటికి తెలంగాణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఉంది. భారతదేశంలో తెలంగాణ 29వ రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత జనగణన ఒక్కసారి కూడా చేపట్టలేదు. 2011 గణాంకాల ప్రకారం భారతదేశ జనాభా 1,21,05,69,573. తెలంగాణ రాష్ట్ర జనాభా 3,51,93,978. తెలంగాణ ప్రస్తుత జనాభా 3,50,03,674. ఖమ్మం జిల్లాలో 327 గ్రామాలను (7 మండలాలు) ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. 2001-11లో భారతదేశ జనాభా వృద్ధిరేటు 17.7 శాతం..రాష్ట్రంలో 2001-11 మధ్య కాలంలో జనాభా వృద్ధిరేటు 13.58 శాతం. 2011 లెక్కల ప్రకారం భారత్‌లో సగటు పట్టణ జనాభా శాతం 31.2 ఉండగా, రాష్ట్రంలో పట్టణ జనాభా శాతం 38.67గా ఉంది. అంటే రాష్ట్ర పట్టణ జనాభా జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉన్నట్లు గమనించవచ్చు. రాష్ట్రంలో గ్రామీణ జనాభా ప్రస్తుతం 213.95 లక్షల మంది. రాష్ట్ర మొత్తం జనాభాలో గ్రామీణ జనాభా వాటా ప్రస్తుతం 61.12 శాతం. 2020 మార్చి నాటికి ప్రపంచ జనాభా7.8 బిలియన్ల కు చేరినట్లు అంచనా. 2023 వరకు 8 బిలియన్లకు, 2037 వరకు 9, మరియు 2055 వరకు 10 బిలియన్ల కు చేరనున్నట్లు అంచనా. యునైటెడ్ నేషన్స్ డాటా ప్రకారం 2020 జూలై 9 నాటికి భారత జనాభా 1,380,270,828 ఉన్నట్లు అంచనా. అంటే ప్రపంచ జనాభాలో ఇది 17.7%. పెరుగుతున్న జనాభాలో అభివృద్ధి చెందుతున్న దేశాలు కీలకపాత్ర పోషిస్తున్నట్టు ఈ సందర్భంగా ఐక్య రాజ్య సమితి అభిప్రాయ పడింది. భారత్, అమెరికా, చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ తదితర తొమ్మిది దేశాలు వచ్చే 2050 నాటికి ప్రపంచ జనాభాలో సగం శాతాన్ని ఆక్రమిస్తాయని సమితి తెలిపింది. ప్రపంచ జనాభా మొత్తంగా అడ్డూ అదుపూ లేకుండా పెరిగి పోతోంది. అవసరాలు తీర్చే వనరులు ఆ స్థాయిని అందుకో లేక పోతున్నాయి. ఆశలు, ఆకాంక్షలు అపరిమితం అయిపోతున్నాయి. తీర్చగలిగే సంపద, సేవలు, సరుకులు అంతరించి పోతున్నాయి. పర్యవసానం జన విస్ఫోటనం. ప్రజలు భూమికి భారమై, శాపమై పోతున్నారు. కనుకనే దేశాల మధ్య జల, జన యుద్ధాలు, ఆధిపత్య పోరాటాలు, భూమి, సహజ సంపదలను దోచుకోవడాలు, దాచుకోవడాలు జరుగు తున్నాయి. జనాభా పెరుగుదల ఆహార పదార్థాల ఉత్పత్తి పెరుగుదల కంటే చాలా ఎక్కువగా ఉంటోంది. అందువల్ల డిమాండ్ అధికంగా పెరిగి సప్లై తగ్గుమొహం పట్టడంతో ధరలు పెరిగి పోతున్నాయి. డిమాండ్, సప్లయిల మధ్య అగాధం పెరిగి పోతోంది. పర్యవసానంగా ఉన్నవాడు కొనుక్కో గలుగు తున్నాడు. లేనివాడు ఆకలికి గురి అవుతున్నాడు. కనుక ప్రపంచంలో అనేకచోట్ల ఆకలి చావులు సంభవిస్తున్నాయి. ఆఫ్రికా దేశాలలో సంభవించే లక్షల ఆకలి చావులే దీనికి సాక్షీ భూతాలు. ప్రకృతి వనరులకు సహజ సంపదలకు, జల, భూ వనరులకు ఒక పరిమితి ఉంది. అవి ఒక పరిమితికి మించని జనాభా అవసరాలకు మాత్రమే ఉపకరించ బడతాయి. ఆ పరిమితికి మించి జనాభా ఉంటే నిరుపయోగ స్థాయికి చేరుకుంటాయి. పైగా మితిమీరిన సేద్యం, వినియోగం, దుర్వినియోగం వలన భూసారం తగ్గి తరుగుదల కాలుష్యం చోటు చేసుకుంటాయి. సంపదలు సరిపోవు. పనికిరావు. ఆపైన దారిద్ర్యము, ప్రకృతి వైపరీత్యాలతో పాటు ఒకరి నొకరు దోచుకోవడాలు, మోసాలు, దౌర్జన్యాలు, దొంగతనాలు చోటు చేసుకుంటాయి. సమాజం అదుపు తప్పుతుంది. మన దేశం జనాభా పెరుగుదల ఇదే రీతిలో కొనసాగితే 2025 నాటికల్లా భారత్ చైనాను అధిగమించి ప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశంగా ఆవిర్భవించడం తథ్యం అని అమెరికా గణన సంస్థ వెల్లడించింది. సత్వరమే భారత్ దిద్దుబాటు చర్యలు, జనస్థిరీకరణ, నియంత్రణకు పూను కోకుంటే... ఆఫ్రికా దేశాల మాదిరి ఆకలి, దారిద్ర్యము, కరువు రక్కసులు పడగలు విప్పడం అనివార్యం అనడంలో సందేహం అక్కర లేదు. ప్రపంచంలోనే కుటుంబ నియంత్రణ పథకాలను అధికారికంగా ప్రవేశపెట్టిన దేశం మన దేశమే. 1950లోనే కుటుంబ నియంత్రణ కొరకై నూతన సూత్రీకరణాలను చేసి లక్షలు, కోట్లు ఖర్చు చేసింది. కారణాలు ఎవయినా ఆశించిన ఫలితాలు సాధించలేక పోయాము. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రాకపోవడం, ప్రభుత్వ పథకాలలో అవకతవకలు, పారదర్శకత లోపించడం, మూఢనమ్మకాలు, అవిద్య, స్త్రీ సాధికారిత లేకపోవడం లాంటివి అవరోధాలైనాయి. అయినా భారత్‌లో జనాభా నియంత్రణ పథక అమలు వల్ల మన ఆర్థిక రంగానికి అనుగుణంగా అన్ని కోణాలలో తీర్చి దిద్దడం, ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చడం, జన జీవన శైలిని, ప్రమాణాలను వృద్ధి పర్చడం జరిగింది. ఈ భూమీద వందకోట్ల మందికి పౌష్టికాహారం దొరకడం లేదు. 40 కోట్ల మందికి ఆహారం దొరకడం లేదు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని అధిక జనాభాగల దేశాలు తక్షణమే జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలు మూఢనమ్మకాలను వీడి, కులాలకు, మతాలకు అతీతంగా కుటుంబ నియంత్రణ పథకాలను ఆచరించాలి. మహిళా సాధికారిత పెంచాలి. స్త్రీ విద్యను ప్రోత్సహించాలి. స్త్రీ విద్యావంతు రాలైతే సమాజం ఉన్నతస్థాయికి చేరడం ఖాయ మని గ్రహించాలి. జనాభాను అదుపుచేసి విద్యా వ్యాప్తి చేసి ప్రతి ఒక్కరు మానవ వనరుగా మారిన రోజున దేశభ్యుదయానికి ఎన్నో మార్గాలున్నాయి అనడంలో అతిశయోక్తి ఏ మాత్రమూ లేదు. జన స్థిరీకరణ, నియంత్రణ, ప్రస్తుత ఆర్థిక రంగానికి అనుసంధానం చేస్తే జన జీవనజ్యోతి దేదీపమాన్యంగా వెలుగుతుంది. భూమాత భారం తగ్గుతుంది. పర్యావరణ నిపుణుల ప్రకారం జనాభా పెరుగుదలను తగ్గించకుంటే ప్రకృతే ఆ పనిని సమూలంగా చేపడుతుంది. భూకంపాలు, సునామీలు, వరదలు లాంటి బీభత్సాలతో అధిక భారాన్ని భూమాతే తక్కువ చేసుకుంటుంది. కనుక జనాభా నియంత్రణ మన అందరి కర్తవ్యం. జనాభా పెరుగుదల వల్ల కలిగే నష్టాలు, ఆర్థికంగా కుంగిపోవడం, నిరక్షరాస్యత, అవసరాలు తీరకపోవడం, భూమిపై స్థలం సరిపోకపోవడం లాంటి సమస్యలను ఆయా ప్రభుత్వాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. ఈ విషయాలపై వారికి క్షుణ్ణంగా అవగాహన కల్పించి, వాళ్లే వాలంటరీగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకునేలా ప్రోత్సహించాలి. ఈ రకంగా ఎవరికివారు జనాభా నియంత్రణకు పూనుకున్నట్లయితే భూమాత భారాన్ని కాస్తయినా తగ్గించిన వారవుతాము. అభివృద్ధిలో పాలు పంచుకున్న వారం అవుతాము.

# భయాందోళనలకు గురి చేసిన స్కైలాబ్

స్కై లాబ్... ఈ పేరు నేటి తరానికి అంతగా తెలియక పోవచ్చు. దాదాపు అర్ధ శతాబ్ది క్రితం జనజీవనాన్ని అతలాకుతలం చేసిన సంఘటన. ప్రధానంగా తెలంగాణ అదీ ఉత్తర తెలంగాణ ప్రజలను తీవ్ర భయ భ్రాంతులకు గురిచేసిన నేపథ్యం. యాభై ఏళ్ల పైబడిన వారిని కదిలిస్తే ఈ నాటికీ వెంటనే గుర్తుకు వచ్చి, ఆనాటి తీవ్ర భయాందోళనల పరిస్థితులను కళ్ళకు కట్టినట్లు వివరించే అరుదైన సంఘటనల అపురూప అపూర్వ దృశ్యం. అంతరిక్షం లో మానవులచే నిర్మించిన పరిశోధనా ఉపగ్రహం లాంటి పరికరాల నిర్మిత అతిపెద్ద కేంద్రాన్ని స్కైలాబ్ అంటారు. భూమి గురుత్వాకర్షణ శక్తిని ఛేదించి మొదటి కృత్రిమ ఉపగ్రహం స్పుత్నిక్-1ని 1957-అక్టోబర్‌లో అప్పటి సోవియట్ యూనియన్ పంపించడంతో అంతరిక్ష పరిశోధనలు వేగం పుంజు కున్నాయి. ఆ తర్వాత అంతరిక్షం లోనే మానవుడు పరిశోధనా కేంద్రాన్ని (స్కైలాబ్) స్థాపించి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం, దానిలోనే ఉంటూ పరిశోధనలు చేస్తూ సౌర కుటుంబాన్ని గురించి ఎన్నో కొత్త విషయాలను తెలుసు కోవడానికి ఈ విజ్ఞానం ఉపయోగించు కున్నాడు. ఈ కేంద్రాన్ని అమెరికా, రష్యా, ఇతర అభివృద్ధి చెందిన దేశాలు అంతరిక్షంలో పరిశోధనలు చేయడానికి నిర్మించాయి. ఈ అంతరిక్ష కేంద్రం భూమి పరిభ్రమించే లోపలి కక్ష్యతో నిర్మించబడింది. ఈ అంతరిక్ష కేంద్రం భూమికి 278 నుండి 460 కి. మీ. ఎత్తులో ఉండి, సరాసరి గంటకు 27, 743 కి. మీ. వేగంతో పరిభ్రమిస్తూ ఉండేది. ఇది రోజుకు 16 సార్లు భూమి చుట్టూ ప్రదక్షిణలు చేసేది. ఈ కేంద్రంలో వ్యోమగాములు ఉంటూ, భూగోళ వాతావరణ అధ్యయనానికి, సమాచార ప్రసార సాధనంగా స్కై లాబ్ ను వినియోగించుకున్నారు. స్కైలాబ్ మొదటి యునైటెడ్ స్టేట్స్ అంతరిక్ష కేంద్రం, నాసా ప్రారంభించింది. మే 14 1973, ఫిబ్రవరి 1974 మధ్య 24 వారాల పాటు క్రియాశీలంగా ఉంది. ఇది అంతరిక్ష పరిశోధక నౌక. అమెరికా అంతరిక్ష సంస్థ నాసా దీన్ని రూపొందించింది. కక్ష్యలోకి ప్రవేశపెట్టిన దీని జీవిత కాలం ఏడేళ్లు. అయితే అంతరిక్షం లోకి పంపిన తర్వాత దీన్ని భూమి మీదకు తిరిగి సురక్షితంగా ఎలా తీసుకు రావాలన్న విషయంలో నాసా సరిగా వ్యవహరించలేదు. అయితే ల్యాబ్ గతి తప్పడం మొదలైంది. ఉపగ్రహా జీవిత కాలం ప్రణాళిక ప్రకారం 1974 లో స్కైల్యాబ్ జీవిత కాలం ముగిసిన తరువాత 8 -10 ఏళ్ళ వరకు కక్ష్యలోనే ఉండాల్సి ఉండగా, సౌర కార్యకలాపాలు ఎక్కువ కావడంతో ఉచ్ఛస్థాయిల్లో వాతావరణం పలుచబడి జీవిత కాలం సమయానికంటే ముందే స్కైల్యాబ్ భూ వాతావరణం లోకి ప్రవేశించింది. 1978 చివరలో స్కైలాబ్ నియంత్రణ కోల్పోయి గతి తప్పడం గుర్తించారు. చివరకు అది వేగంగా



వచ్చి భూమిని ఢీకొనడం తప్ప వేరే మార్గం లేదని అంతా భావించారు. అదే విషయాన్ని నాటి ప్రధాన ప్రసార మాధ్యమం అయిన రేడియోల ద్వారా పదే పదే ప్రకటింప చేశారు. ఫలితంగా ప్రజలు విపరీత భయాందోళనలకు గురయ్యారు. ఇంకా భారత భూభాగంలోనే ఢీ కొంటుందన్న ప్రచారం ఊపందుకుంది. అదే సమయంలో తెలంగాణ ప్రాంతంలో... నిజామాబాద్ ఎక్కడైనా పడే అవకాశం ఉందంటూ పత్రికల్లో వెలువడ్డ వార్తలు మరింత ఆందోళనకు దారితీసింది. నాడు ఊరూరికీ పత్రికలు రాకున్నా, ఈ వార్తలు దావనంలా వ్యాపించాయి. నాటి ప్రధాన ప్రసార సాధనమైన రేడియో ఉన్న ఇళ్ళ వద్ద జనం గుమి కూడడం, భయాందోళనలకు లోనవడం సర్వ సాధారణంగా మారింది. తెలంగాణ మొత్తం స్కైలాబ్ బారిన పడుతుందన్న శరవేగ ప్రచారం చదువుకున్న, చదువులేని వారు అన్న తేడా లేకుండా తీవ్ర ఆందోళనలో ముంచెత్తి వేసింది. 1979లో జరిగిన ఈ సంఘటన మూడు వారాల పాటు ప్రతి ఆవాస ప్రాంతంలో ఆబాల గోపాలాన్ని కంటికి కునుకు లేకుండా చేసింది. స్కైలాబ్ వలన భూమికి భారీ నష్టం కలుగుతుందని శాస్త్రవేత్తలు కూడా ఆందోళన వ్యక్తం చేశారు. భూమి పై పడితే మహా ప్రళయం సంభవించి నట్టేనని భావించిన అనేక మంది ప్రజలు చాలామంది తమ జీవితాలకు అవే చివరి రోజులని భావించి ప్రాణాలను అరి చేతుల్లో పెట్టుకుని కాలం వెళ్ళ దీశారు. ఆకాశం నుంచి నక్షత్రం లాంటిది భూమిని ఢీకొన బోతోందని, దీంతో ప్రళయం వస్తుందని, మనుషులంతా చనిపోతారన్న ప్రచారం నానాటికీ అధికం అయింది. అయితే అంతరిక్షంలో 24 వారాల పాటు పనిచేసిన తరువాత, కక్ష్య క్షీణించి భూవాతావరణం లోకి ప్రవేశించి స్కై లాబ్ విచ్ఛిన్నమై పోయింది. అంతరిక్ష ముగ్గురు వ్యోమగాముల బృందం స్కైల్యాబ్ భూమిపై పడి నాశనమయ్యే లోపు తమకున్న పరిజ్ఞానంతో 1974 ఫిబ్రవరి 8 న భూమికి తిగి వచ్చేశారు. 1979 జూలై 11 న స్కైల్యాబ్ భూవాతావరణం లోకి ప్రవేశించి విచ్ఛిన్నమై పోయింది. స్కైలాబ్ కక్ష్య క్షీణించి, జూలై 11, 1979 న హిందూ మహాసముద్రం మీదుగా వాతావరణంలో కాలిపోయింది. దాని శకలాలు హిందూ మహా సముద్రం లోను, పశ్చిమా ఆస్ట్రేలియా లోనూ పడ్డాయి. ఇదిలా ఉంటే స్కై లాబ్ భూమిని ఢీకొని భారీ ప్రాణ, ఆస్తి తదితర నష్టం కలిగించ గలదనే ఉధృత ప్రచార నేపథ్యంలో...నాటి అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి... 1979 జూలై 11న ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన ధర్మపురిలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో స్థానికుల సమక్షంలో, వేద పండితులతో కూడి భగవదారాధన లో గడపడం, ఆ తర్వాత హైదరాబాద్ కు

# జనాభా పెరుగుదల- ఇతర వనరుల సంగతేమిటి?

1987లో ఈ రోజున ప్రపంచ జనాభా తొలిసారిగా 5 బిలియన్ల మైలురాయిని అధిగమించింది. అదే తరుణంలో ఐక్యరాజ్య సమితి 1989లో జూలై 11ను 'ప్రపంచ జనాభా దినోత్సవం'గా ప్రకటించింది. జనాభా పెరుగుదలతో ముడిపడి ఉన్న వనరుల కొరత, వాతావరణ మార్పులు, ఆహార సురక్ష, పౌష్టికాహారం లభ్యత వంటి విషయాలపై అంతర్జాతీయంగా అవగాహన పెంపొందించాలన్నదే దీని ఉద్దేశ్యం. భారతదేశం ఈ దినాన్ని విశేషంగా పాటిస్తూ, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వివిధ ప్రచార కార్యక్రమాలు, చైతన్య సదస్సులు, యువతలో అవగాహన పెంపు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తోంది. జూలై 11 అనే ఒక నిర్దిష్ట తేదీ, కాలగమనంలో మానవాళికి, ముఖ్యంగా భారతదేశానికి కూడా మర్మమైన సందేశాలను అందించే ఘట్టంగా నిలిచింది. ఈ తేదీ ప్రపంచ చరిత్రలో సాంకేతిక విజ్ఞానం, సామాజిక సంధుల, రాజకీయ ప్రకంపనల, మానవ విలువల కలయికగా పరిణతమైందని చెప్పవచ్చు. జూలై 11 భారతదేశంలో ఎన్నో కీలక సంఘటనలకు వేదిక అయింది. 1997లో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత అక్రమ ఆస్తుల కేసులో అరెస్టయ్యారు. ఆ రోజు చెన్నైలో పోలీసులు ఆమె నివాసాన్ని ముట్టడి చేసి అరెస్టు చేయడం దేశవ్యాప్తంగా రాజకీయ ప్రకంపనలు కలిగించింది. ఆమె అరెస్టు దక్షిణ భారత రాజకీయాలకు ఒక మలుపు తెచ్చింది. జాతీయ మీడియా అంతటా ఈ ఘటన ప్రధాన శీర్షికగా మారింది. 1979లో ఇదే రోజున అమెరికా తొలితరం అంతరిక్ష ప్రయోగశాల స్కైలాబ్ భూమిపైకి పతనం అయింది. భూమి ఆకర్షణకు లోనై అది దగ్ధమై పాశ్చాత్య ఆస్ట్రేలియా మరియు భారత మహాసముద్రం ప్రాంతాల్లో తుది మిగులు భాగాలు పడిపోయాయి. అప్పట్లో ఈ వార్త భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో కూడా భయాందోళన కలిగించింది. "స్కైలాబ్ పడిపోతోంది" అన్న ఊహాగానాలు ప్రజల్లో ఆందోళనకు దారితీశాయి. ఈ తేదీన భారత విజ్ఞాన రంగానికి వెలుగు నిచ్చిన శతేంద్రనాథ్ బోస్ వంటి శాస్త్రవేత్త జన్మించిన దినం కూడా కావడం విశేషం. 1894 జూలై 11న జన్మించిన బోస్, అల్బర్ట్ ఐన్‌స్టీన్‌తో కలిసి బోస్-ఐన్‌స్టీన్ గణిత సూత్రాలను అభివృద్ధి చేశారు. ఆయన పేరు మీదే "బోసాన్" అనే ఉపకణాన్ని నామకరణం చేయడం భారత శాస్త్రీయ కీర్తిని



ప్రపంచానికి చాటి చెప్పింది. బోస్ స్ఫూర్తి భారత యువ శాస్త్రవేత్తలకు మార్గదర్శిగా నిలుస్తోంది. జూలై 11న జన్మించిన మరెన్నో విశిష్ట వ్యక్తులలో అమెరికా అధ్యక్షుడు జాన్ క్విన్సీ అడమ్స్, సాహిత్య రచయిత ఇ. బి. వైట్, ఫ్యాషన్ డిజైనర్ జార్జియో ఆర్మానీ వంటి వారు ఉన్నారు. వీరి జన్మదినాలు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందినవే అయినా, భారత దేశానికి శతేంద్రనాథ్ బోస్ జన్మదినం ఎంతో గర్వకారణమైనది. భారతదేశ దృష్టిలో జూలై 11 కేవలం ఒక తేదీ మాత్రమే కాదు - అది జనాభాపై ఆలోచనకు, శాస్త్ర స్ఫూర్తిపై గౌరవానికి, రాజకీయ చైతన్యానికి, భూమి మీద మానవుడి బాధ్యత గుర్తించేందుకు ఓ గుర్తింపు దినంగా నిలుస్తోంది. జనాభా విపరీతంగా పెరుగుతున్న దేశంగా భారతదేశం ఈ దినాన్ని ఉపయోగించుకుని, అవగాహన పెంపు, సమర్థ వనరుల వినియోగం, సమగ్ర అభివృద్ధి లక్ష్యాల వైపు పయనించాల్సిన అవసరం ఉంది. జూలై 11 ఈ విషయాల్ని గుర్తు చేస్తూ, గతానికి గౌరవం, వర్తమానానికి విశ్లేషణ, భవిష్యత్తుకు మార్గదర్శనం చేయగల ప్రత్యేకమైన దినంగా నిలుస్తోంది.

# రేపటితో ముగియనున్న ఐక్యత ఫౌండేషన్ ఉచిత కంటి వైద్యసేవలు

**సంపూర్ణ అందత్వ నిర్మూలనే లక్ష్యంగా సేవలు**

**ఆదివారం వరకు కొనసాగనున్న కంటి శుక్లాల ఆపరేషన్లు**

**మూడు రోజులుగా 79 మంది కంటి శుక్లాల పేషంట్లకు సర్జరీలు పూర్తి**

**ఆరవ రోజు 1100 మంది కంటి వైద్య శిబిరాన్ని సందర్శించగా**

**700 మంది కి పైగా కంటి పరీక్షల తో పాటు 500 మందికి పైగా కంటి అద్దాల పంపిణీ**

**టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**







**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శంకర నేత్రాలయ వారిచే ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేషంగా తరలివచ్చిన కల్వకుర్తి మరియు పరిసర ప్రాంతాల ప్రజలు.ఈ సందర్భంగా టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ వ్యాప్తంగా సంపూర్ణంగా అంధత్వ నిర్మూలనకై కృషి చేస్తున్నామని నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని ప్రస్తుతం కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ ఉచిత శిభిరం సేవలు పెద్ద ఎత్తున పేద ప్రజలకు చేరు వైతున్నాయని ఇప్పటివరకు ఆరు రోజులుగా 5000 మందికి పైగా శిబిరాన్ని సందర్శించగా వారిలో 2600 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని వాటిలో 170 మంది పేషెంట్లను కంటి శుక్లాల సర్జరీకి ఎంపిక చేశామని వీరిలో 79 మంది పేషెంట్లకు విజయవంతంగా సర్జరీలు పూర్తి చేశామని, ఆరు రోజులుగా 2000 కి పైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామని తెలియజేస్తూ రేపటితో ముగియనున్న కంటి పరీక్షల సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు గణేష్,రఘు యాదయ్య శ్రీపతి శేఖర్,శ్రీను, నాగిళ్ల శివ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ పనుల పరిశీలన



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** గురువారం రోజున కొమ్మెర సతీష్ కుమార్ మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామ పంచాయతీ తనిఖిలో బగాంగా పారిశుధ్య పనులను పరిశీలించారు. రొంపికుంట గ్రామవాసి ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడం పై జిల్లా కలెక్టర్ పెద్దపల్లి చేసిన ఫిర్యాదు లో భాగంగా సంబందిత స్థలంను పరిశీలించనైనది, గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణ పనులు చేయరాదు అని హెచ్చరించడం జరిగింది. గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించనైనది, వర్షాకాల దృష్ట్యా సీషనల్ వ్యాదుల ప్రబలకుండా పారిశుధ్య పనులను నిరంతరం సక్రమంగా చేయవలెనని గ్రామ పంచాయతీ మల్టిపర్పస్ సిబ్బందికి ఆదేశించనైనది . గ్రామంలో నిరంతరం గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటా చెత్త సేకరణ జరిపి శేగ్రిగేషన్ షెడ్ లో తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసి నాణ్యమైన సేంద్రియ ఎరువు తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి మల్టిపర్పస్ సిబ్బందికి తగు సూచనలు జారీ చేసినారు. వైకుంఠధామం నర్సరీని సందర్శించి మొక్కలను ప్రతిపాదిత ప్రదేశములలో నాటించవలసినదిగా ఆదేశించారు. రొంపికుంట గ్రామ పంచాయతీ సమీపంలోని మంచి నీటి వాటర్ ట్యాంకును పరిశీలించి, ట్యాంకును ఎప్పటికప్పుడూ శుభ్రపరచి క్లోరినేషన్ చేయవలసినదిగా పంచాయతీ కార్యదర్శి కి ఆదేశించనైనది గ్రామ పంచాయతీలో అన్ని వార్డులలో ఫోగింగ్ మెషిన్ తో ఫాగింగ్ కచ్చితంగా చేయించవలసినదిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మారుతి మండల పంచాయతీ అధికారి కమాన్ పూర్ పంచాయతీ కార్యదర్శి గ్రామ పంచాయతీ మల్టిపర్పస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్న రాష్ట్ర మంత్రులు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** నేడు కల్వకుర్తి నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల లో భాగంగా రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి తో కలిసి మాడుగుల మండల కేంద్రంలో కోనాపూర్ నుండి మాడుగుల వెళ్ళే బి టి డబుల్ రోడ్డు, మరియు మాడుగుల నుండి దేవరకొండ వెళ్లే డబల్ రోడ్డు, వెల్దండ,కు నుండి సిర్సన గండ్ల వెళ్లే డబల్ రోడ్డు, కోట్ర ఎక్స్ రోడ్ నుండి తలకొండపల్లి ఎక్స్ రోడ్డు వరకు డబల్ రోడ్డు, కోట్ర ఎక్స్ రోడ్ నుండి కల్వకుర్తి వెళ్లే నాలుగు లైన్ల రోడ్డు, మరియు నియోజకవర్గం కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ, కార్యక్రమానికి శంకుస్థాపన చేయనున్నారు కావున మండలంలోని మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగల్ విండో చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు మహిళా నాయకులు,ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంఘాల అధ్యక్షులు,నాయకులు, యువజన కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి

## చెత్తను వేరు చేయాలి కాంపోస్ట్ ఎరువు తయారు చేయాలి

– మున్సిపల్ కమిషనర్ సిహెచ్. వెంకన్న



**అగ్నిధార న్యూస్ మంథని :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న 100 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని గురువారం గంగపురి 4వ వార్డు లో నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని మునిసిపాలిటీ కమిషనర్ సిహెచ్. వెంకన్న మాట్లాడుతూ... ప్రతి ఇంటిలో తడి చెత్త, పొడి చెత్త వేరు వేరు చేసి కాంపోస్టు ఎరువు తయారు చేసే విధంగా సహకరించాలని కోరారు. ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఇల్లు ఇల్లు, గల్లి గల్లి తిరిగి ప్రచారం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి వార్డులోని ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇన్చార్జిలు జితేందర్, శ్రీనివాస్, శివ, సదయ్య, చిరంజీవి సీఏ లు లావణ్య, శ్యామల, స్రవంతి, ఆశ వర్కర్ శ్రీదేవి, యువజన నాయకులు ఎరుకల రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ఘనముగా గోరింటాకు ఉత్సవాలు



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** స్థానిక మండల కేంద్రం లో గల ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ఆషాడ మాసం సందర్భంగా గోరింటాకు ఉత్సవాలను పాఠశాల ఆవరణలో జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా మణులు విచ్చేసి వారి యొక్క చిన్నారులకు గోరింటాకు పెట్టి ఎంతగానో ఆనందాన్ని వ్యక్తపరిచారు అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గోరింటాకు ప్రత్యేకత గురించి మహిళా మణులకు మరియు విద్యార్థి విద్యార్థులకు ప్రాముఖ్యతను వివరించారు ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకున్నట్లయితే మనిషి శరీరంలోని వేడిని తీసివేయడం మరియు వర్షాకాలంలో వచ్చేటువంటి వ్యాధులను నివారిస్తుంది అని వారు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేశారు పాఠశాల ఉపాధ్యాయులు రాజమణి భూలక్ష్మి గౌతమి జేబా ప్రియాంక నాగరాణి రాణి గీత పాల్గొన్నారు

## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్న రాష్ట్ర మంత్రులు

అభివృద్ధి కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలి

మాజీ జెడ్పీటీసీ అశోక్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**నేడు కల్వకుర్తి నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి తో కలిసి కల్వకుర్తి పట్టణ కేంద్రంలో డబల్ బెడ్రూమ్ ఆవరణలో ఏర్పాటు చేసే సమావేశం తో పాటు మాడుగుల మండల కేంద్రంలో కోనాపూర్ నుండి మాడుగుల వెళ్ళే బి టి డబుల్ రోడ్డు, మరియు మాడుగుల నుండి దేవరకొండ వెళ్లే డబల్ రోడ్డు, వెల్దండ,కు నుండి సిర్సన గండ్ల వెళ్లే డబల్ రోడ్డు, కోట్ర ఎక్స్ రోడ్ నుండి తలకొండపల్లి ఎక్స్ రోడ్డు వరకు డబల్ రోడ్డు, కోట్ర ఎక్స్ రోడ్ నుండి కల్వకుర్తి వెళ్లే నాలుగు లైన్ల రోడ్డు, మరియు నియోజకవర్గం కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ, కార్యక్రమానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని మాజీ జెడ్పీటీసీ అశోక్ రెడ్డి అన్నారు. కావున మండలంలోని మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగల్ విండో చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,మహిళా నాయకులు,ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంఘాల అధ్యక్షులు,నాయకులు, యువజన కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అశోక్ రెడ్డి అన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని దేవునిపడకల్ గ్రామానికి చెందిన మద్దురి రామస్వామి ఊరుకొండ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ లో ఆకస్మాతగా మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, దేవుని పడకల్ మాజీ సర్పంచ్ శ్రీశైలం, నివాళులు అర్పించి,పార్థిక దేహానికి పూల మాల వేసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమం లో,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబటి బిక్షపతి, బాలరాజ్, బొల్ల శేఖర్ వారి కుటుంబ సభ్యులు వారి కులస్థులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేత

ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని గుండూరు గ్రామానికి చెందిన ఈశ్వరమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు పోతరపల్లి కృష్ణయ్య, మెంట బీరప్ప, తుప్పల రాములు,మెంట వెంకటయ్య, మెంట మల్లేష్,శ్రీనివాసులు,నాగేంద్రం, మొకురాల పరుష రాములు,బాలస్వామి, జంగయ్య, సాయిలు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు ద్వారా నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత

ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలలోని చుక్కాపూర్ గ్రామపంచాయతీ కి చెందిన కొప్పుబాలేష్ తండ్రి కృష్ణయ్య నిరుపేద కుటుంబానికి చెందినవాడు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడం స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ద్వారా రాష్ట్ర నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ చారిటబుల్ ట్రస్ట్ రిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఫినిషింగ్ సిమెంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో, మాజీ తాజా మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పార్టీ అధ్యక్షులు మల్లేష్ మల్లారెడ్డి లింగయ్య మల్లేష్ భిక్షమాచారి కరుణాకర్ రెడ్డి లక్ష్మమ్మ నరసింహ భాష పాల్గొన్నారు.

# వ్యాపారులు సౌలభ్యార్థం వెండింగ్ జోన్లు గుర్తించాలి

**పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జె .అరుణ శ్రీ**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):**వీధి వ్యాపారులు సౌలభ్యర్థం వెండింగ్ జోన్లు గుర్తించాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు )రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి) జె. అరుణ శ్రీ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం టౌన్ వెండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ రామగుండం నగర పాలక సంస్థలో నూతన గ్రామాలు విలీనమైన నేపధ్యంలో మెప్మా పట్టణ ప్రణాళికా విభాగం ట్రాఫిక్ పోలీస్ శాఖ సంయుక్తంగా సర్వే చేసి చేసి అరవై డివిజన్ల వారీగా రెడ్ గ్రీన్ అంబర్ వెండింగ్ జోన్లు గుర్తించాలని అన్నారు. గుర్తించిన జోన్ లలోనే వీధి వ్యాపారులు విక్రయాలు జరిగేలా ట్రాఫిక్ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వీధి వ్యాపారుల సౌకర్యార్థం కామన్ ఇంటరెస్ట్ గ్రూప్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే ప్రభుత్వం కల్పించే భీమా పథకాలలో వారిని భాగస్వాములను చేయాలని అన్నారు. వీధి వ్యాపారుల జాబితాలో అనర్హులను గుర్తించి తొలగించడంతో పాటు అర్హులను చేర్చాలని అన్నారు. మైక్రో ఫైనాన్స్ సంస్థల బారిన వీధి వ్యాపారులు పడకుండా బ్యాంకుల సహకారంతో పి ఎం స్వనిధి రుణాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ఎ సి పి శ్రీహరి టి పి ఓ నవీన్ ఆర్. ఓ ఆంజనేయులు ట్రాఫిక్ సి ఐ బి. రాజేశ్వర్ రావు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సి హెచ్ వెంకటేశ్ మెప్మా టి ఎం సి మౌనిక సి ఓ లు ఊర్మిళ ప్రియదర్శిని శమంత రామగుండం పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నూనె లతా మోహన్ వీధి వ్యాపారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

**వందరోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా పలు కార్యక్రమాలు**

వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్వశక్తి మహిళలు ఆర్ పి లు మున్సిపల్ సిబ్బంది కలిసి గాంధీ చౌరస్తా వద్ద మానవ హారం నిర్వహించారు. మార్కండేయ కాలనీ లక్ష్మీ పురం ఎం ఆర్ ఓ కార్యాలయం వద్ద పిచ్చి చెట్లు పొదలు తొలగించారు. ఎయిట్ ఇంక్ లైన్ కాలనీ లో స్థానికులకు తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై , వీధి వ్యాపారులకు పి ఎం స్వనిధి తదితర పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్లు కిరణ్ నాగ భూషణం కుమార స్వామి . ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ సూపర్వైజర్లు మెప్మా సి ఓ లు ఊర్మిళ ప్రియ దర్శిని ఆర్ పి లు పాల్గొన్నారు

**పశువులను గోశాలకు తరలించేందుకు చర్యలు**

రోడ్లపై తిరుగుతున్న పశువులను గోశాల కు తరలించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. యజమానులు రోడ్లపై తిరుగుతున్న తమ పశువులను మూడు రోజుల్లోగా తరలించుకుపోవాలని ఆమె కోరారు.

## ఘనంగా గురుపూజోత్సవం



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** గురువారం పెద్ద బొంకూర్ గ్రామంలో మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువు దక్షిణామూర్తి చిత్రపటానికి పూల మాల వేసి పిల్లలకు స్వీట్ పంపిణి చేశారు. అనంతరం విద్యార్థులకు విద్యా బుద్దులు నేర్పించి సమాజంలో ఉన్నతంగా ఎదిగేలా తీర్చిదిద్దె ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను సాలువాలతో సన్మానించారు. ఈ సందర్బంగా మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. గురువు లేని విద్య గుడ్డి విద్య అని సమాజం లో ఉన్నత విలువలతో జీవనం సాగించాడానికి విద్య ఎంతో ఉపయోగపడుతుంది అని, విద్య నేర్పే గురువుని సత్కరించి వారి ఆశీర్వాదం తీసుకోవడం జీవితంలో మంచి స్థాయికి చేరుకుంటామని అన్నారు. వేద వ్యాసుడు వేదాలను వ్రాసి జ్ఞానబోధ చేస్తే టీచర్ లు సమాజంలో ఉన్నతంగా బ్రతకడానికి విద్యా బుద్దులు నేర్పిస్తారని కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శనం బీసీ మండల అధ్యక్షులు కలవేన రవి,కలవేన రాజేందర్, సీపేల్లి శ్రీనివాస్ చారి, దామరకుంట శ్రీనివాస్, తొటపల్లి మహేష్, టీచర్స్ వెంకట్ రాములు, శంకరయ్య, మల్లికార్జున్, ఇంతియాజ్, మమత, సౌమ్య, మంగ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా హాజరు కావాలి

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :** నేటి సాయంత్రం మంచిర్యాల జిల్లా లక్షట్ పేట రోడ్లో గల శుభం కన్వెన్షన్ హాల్ ,(మార్వ్ )లో ప్రదర్శించనున్న బుద్ధునితో నా ప్రయాణం - డా. అంబేద్కర్ నాటక ప్రదర్శనకు ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా హాజరై వీక్షించాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన బౌద్ధం మతం కాదని మంచి జీవన విధానమని, బౌద్ధ ఔన్నత్యాన్ని బౌద్ధ ధమ్మ విశిష్టతను విశ్వజ్ఞాని డా. అంబేద్కర్ సుమారు 21 సంవత్సరాల సుదీర్ఘ అధ్యయనం పరిశోధన తరువాత ఐదు లక్షల మంది అనుయాయులతో ఈ దేశ అసలు సిసలు ధమ్మం బౌద్ధాన్ని స్వీకరించారని తెలిపారు. ఈ నాటికలో వాటిని అన్నిటినీ అద్భుతంగా ప్రదర్శిస్తున్నారని అన్ని వర్గాల ప్రజలు అందరూ వీక్షించాలని కోరారు. ప్రవేశం ఉచితం అని తెలియజేశారు.

## సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో.. జాప్యం చేస్తే..కాంట్రాక్ట్ రద్దు చేస్తాం

**సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ హెచ్చరిక..**

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూలై 10** మొదటి,రెండవ దశ లో చేపట్టిన ప్లాంట్ల నిర్మాణాలను అక్టోబర్ లోపు పూర్తి చేయాలి బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్ పనులను ఆగస్టు లోపు పూర్తి చేయాలని ఆదేశం సోలార్ ప్లాంట్ల నిర్మాణాలపై జరిపిన సమీక్షలో సింగరేణి ఛైర్మన్ సింగరేణి భవన్,జులై 10,2025 రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ చేపట్టిన సోలార్ ప్లాంట్ల నిర్మాణాలను ఒప్పందంలో పేర్కొన్న కాల పరిమితికి లోబడి పూర్తి చేయాలని, నిర్మాణ పనుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న ఏజెన్సీల కాంట్రాక్టులు రద్దు చేస్తామని,బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ హెచ్చరించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో జరుగుతున్న జాప్యంపై అధికారులు మరియు సంబధిత కాంట్రాక్టర్లతో ప్రత్యేకించి సమీక్షించారు.మొదటి దశలో ఇంకా పూర్తి చేయాల్సి ఉన్న 54.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం, రెండవ దశలో పూర్తి చేయాల్సి ఉన్న 67.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్ల నిర్మాణ ప్రక్రియ పై ఆయన నిశితంగా సమీక్షించారు.ఈ నిర్మాణాలను నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయకుండా,తీవ్ర జాప్యం చేస్తున్న నిర్మాణ ఏజెన్సీలపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బిల్లుల చెల్లింపుల విషయంలో సింగరేణి సంస్థ నుంచి ఎటువంటి జాప్యం లేనప్పటికీ నిర్మాణ సంస్థలు తమ పనులను సకాలంలో పూర్తి చేయకపోవడం శోచనీయమన్నారు. ఇకనైనా సరే ఇచ్చిన పనులను అక్టోబర్ నెల నాటికి వేగంగా పూర్తి చేయాలని కోరారు. ఇకపై ఎటువంటి పొడిగింపులు ఉండవని స్పష్టం చేశారు. నిర్మాణ ఏజెన్సీలకు ఇదే చివరి అవకాశంగా భావించాలని,నిర్మాణాలను అక్టోబర్ కల్లా పూర్తి చేయనట్లయితే సదరు ఏజెన్సీకి ఇచ్చిన కాంట్రాక్టును రద్దు చేయడం జరుగుతుందని, పనుల పట్ల నిర్లక్ష్య వైఖరి వహించిన వారిని కంపెనీలో బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని కూడా ఆయన హెచ్చరించారు. నిర్మాణ పనులను అక్టోబర్ నెల కల్లా పూర్తి చేయడానికి సింగరేణి సోలార్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు.సోలార్ ప్లాంట్ల పనులను నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయించకపోతే సంబంధిత అధికారుల పనితీరును వారి సర్వీస్ రికార్డులతో నమోదు చేస్తామని హెచ్చరించారు. మందమర్రిలో 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ కు అనుబంధంగా ఏర్పాటు చేస్తున్న బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం(బి.ఇ.ఎస్.ఎస్) వ్యవస్థ పనులను కూడా ఆగస్టు లోపు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. కాగా కేంద్ర ప్రభుత్వ సూర్య ఘర్ యోజన పథకం కింద సింగరేణిలో వివిధ భవనాలపై చేపట్టిన 32.75 మెగావాట్ల రూఫ్ టాప్ ప్లాంట్ల నిర్మాణపు పనులన్నీ డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో.. డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు,ఈడీ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని,జనరల్ మేనేజర్ (సోలార్) బి.సీతారామం, జనరల్ మేనేజర్(వర్క్ షాప్) ఫ్రిజరాల్డ్, పీపీడీ(హెచ్వోడీ) విశ్వనాథ రాజు, సంబంధిత ఏరియా ఇంజినీర్లు,సోలార్ ప్లాంట్ల ఇంజినీర్లు, వర్క్ షాప్ ఇంజినీర్లు మరియు వివిధ కాంట్రాక్టు ఏజెన్సీల ప్రతినిధులు సమీక్షలో పాల్గొన్నారు.

## ప్రైవేట్ పంచాయితీ... ఎస్ ఐకి హైకోర్టు వార్నింగ్

**హైదరాబాద్ :** టీవీ యాంకర్ శిల్పా చక్రవర్తి తాజాగా తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. తన 32 ఎకరాల వ్యవసాయ భూమి విషయంలో ఒక ఎస్ఐ జోక్యం చేసుకుని.. తమను వేధిస్తున్నాడంటూ ఆమె కోర్టుకు విన్నవించారు. ఈ విషయంలో తమకు న్యాయం చేయాలంటూ శిల్పా చక్రవర్తి, ఆమె భర్త జడ కల్యాణ్ యాకయ్య తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన హైకోర్టు సదరు ఎస్ఐ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. సివిల్ వివాదాల్లో పోలీసులు జోక్యం చేసుకోవడాన్ని కోర్టు ప్రశ్నించింది. దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా కోరింది. సదరు ఎస్ఐకి కోర్టు నోటీసులు జారీ చేసింది. ఆ వివరాలు.టీవీ యాంకర్ శిల్పా చక్రవర్తి, ఆమె భర్త.. నల్గొండ జిల్లా కుర్మేడ్ గ్రామంలో ఎనిమిది సంవత్సరాల క్రితం అనగా 2017లో కొనుగోలు చేసిన 32 ఎకరాల వ్యవసాయ భూమిని కొనుగోలు చేశారు. ఆ తర్వాత దీనిపై వివాదం తలెత్తింది. ఈక్రమంలో తాజాగా శిల్పా చక్రవర్తి ఈల్యాండ్ వివాదంలో పోలీసుల జోక్యాన్ని సవాలు చేస్తూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ టి.వినోద్ కుమార్ విచారణ చేపట్టారు. విచారణ సందర్భంగా జస్టిస్ టి.వి. వినోద్ కుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.సివిల్ వివాదాల్లో పోలీసులు జోక్యం చేసుకోవడం సరికాదని జస్టిస్ వినోద్ కుమార్ సూచించారు.ఈ వివాదంలో ఎస్ఐ వ్యవహరించిన సెటిల్మెంట్ తీరును తప్పు పడుతూ.. నల్లగొండ జిల్లా చింతపల్లి ఎస్ఐ రామ్మూర్తితో పాటుగా.. హోం డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, డీజీపీలతో పాటుగా.. వివాదం నెలకొన్న నల్గొండ జిల్లా ఎస్పీ, దేవరకొండ డీఎస్పీకి సైతం హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ వివాదంలో ఎస్ఐ వ్యవహరించిన సెటిల్మెంట్ తీరును తప్పు పడుతూ.. నల్లగొండ జిల్లా చింతపల్లి ఎస్ఐ రామ్మూర్తితో పాటుగా.. హోం డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, డీజీపీలతో పాటుగా.. వివాదం నెలకొన్న నల్గొండ జిల్లా ఎస్పీ, దేవరకొండ డీఎస్పీకి సైతం హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ విషయంలో సమాధానమివ్వాలని కోర్టు ఆ నోటీసులలో స్పష్టం చేసింది.శిల్పా చక్రవర్తి తన పిటిషన్లో పేర్కొన్న వివరాల ప్రకారం..

## జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో పర్యావరణ కార్యక్రమం



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని పట్టణంలోని కాకతీయ పాఠశాలలో గురువారం జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో మట్టిలో చేతులు భారత దేశంలో హృదయాలు అనే ఒక వినూత్న కార్యక్రమం ద్వారా భారత దేశం అంతటా జమాతే ఇస్లామీ హింద్ తరుపున చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. అందులో భాగంగానే గురువారం కాకతీయ పాఠశాలలో చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ మంథని శాఖ అధ్యక్షులు మహ్మద్ సర్దార్ ఖాన్ ఉపాధ్యక్షులు మహ్మద్ వసియోద్దిన్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజింఖాన్ అఫ్జల్ ఉద్దీన్ ఆలీం ఖాన్ జమాతే మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం వాసికి ఉత్కృష్ట సేవా పథకం



**అగ్నిధార న్యూస్,(ఇబ్రహీంపట్నం):** స్థానిక ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ సాయిరాం నగర్ చెందిన పల్లపాటి వెంకట రమేష్ కు కేంద్ర ప్రభుత్వ ఉత్కృష్ట సేవా పథకానికి ఎంపికయ్యారు. ఇబ్రహీంపట్నం 3వ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్గా ఆయన విధులు నిర్వర్తిస్తున్నారు. విధి నిర్వహణలో 15 ఏళ్ల పాటు సేవ, అంకితభావంతో వృత్తి పరమైన నైపుణ్యంగా అనేక విజయాలు సాధించిన ఆయనను ఉత్కృష్ట సేవా పతకం 2025 కు లభించింది. ఈ విషయంపై ఆయనకు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని కి వినతి పత్రం



**అగ్నిధార న్యూస్,( రామగుండం): :**హైదరాబాద్ లో సీపీఐ రాష్ట్ర కార్యాలయం మక్దూమ్ భవన్ పునః ప్రారంభోత్సవ సందర్భంగా తెలంగాణ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గకి సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలకై సింగరేణి ఛైర్మేన్ సి.ఎం.డి బలరాం ప్రకటించినట్లుగా హైద్రాబాద్ లో త్వరగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాట్లు చేయడానికి, తక్కువ పెన్షన్ పొందే విశ్రాంత ఉద్యోగులకు తెల్ల రేషన్ రేషన్ కార్డులు మంజూరు కొరకై, ఉచిత అపరిమిత వైద్య సౌకర్యాలకై, కనీస పెన్షన్ 10,000 రూపాయలు చెల్లింపు కై ప్రభుత్వాలతో చర్చించి పై సమస్యల పరిష్కరించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ వినతి పత్రం సమర్పించారు.

## బిజెపి ఆధ్వర్యంలో.. గురు పౌర్ణమి వేడుకలు..

**యోగా గురువు ముల్కల్ల శంకర్, నృత్య గురువు ఉప్పులేటి నరేష్ లకు సత్కారం**

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూలై 10** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో గురు పౌర్ణమి సందర్భంగా బిజెపి కార్యాలయంలో.. గురువారం గురు పౌర్ణమి వేడుకలను పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్ ఆధ్వర్యంలో..ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్లు గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ లు పాల్గొన్నారు. ఈసందర్భంగా యోగా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న యోగా గురువు ముల్కల్ల శంకర్,కళా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న జానపద నృత్య కళాకారుడు ఉప్పులేటి నరేష్ లను అతిథుల చేత శాలువాతో సత్కరించి, పూల మాల వేసి ఘనంగా సన్మానం చేసారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ గురు పౌర్ణమి సందర్భంగా యోగా సాంస్కృతిక రంగాల్లో తమ సేవలందిస్తున్న గురువులను సన్మానించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో..రాష్ట్ర నాయకులు పానుగంటి మధు,జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి కృష్ణ, సీనియర్ నాయకులు దీవి దీక్షితులు, పట్టణ ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు పోతునూరి రాజేందర్, ఉపాధ్యక్షుడు శనివారపు శ్రీనివాస్, దుర్గం సత్యంబాబు, సీనియర్ నాయకులు కొంతం రాజు,గాదె రాములు,మారం రంజిత్,ఓం ప్రకాష్, వెంకటరమణ చారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్స్ సెలబ్రిటీలపై కేసు నమోదు చేసిన ఈడీ!

**హైదరాబాద్ :** బెట్టింగ్ యాప్స్ కేసు కొత్త మలుపు తీసుకుంది. స్టార్ హీరోలు రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండతో పాటు ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్, హీరోయిన్లు నిధి అగర్వాల్, ప్రణీత సుభాష్ అనన్య నాగళ్ల సహా 29 మంది సెలబ్రిటీల మీద గతంలో సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇందులో ఈడీ ఎంటర్ అయ్యింది. సైబరాబాద్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా సినీ సెలబ్రిటీల బెట్టింగ్ యాప్స్ కేసును ఇన్వెస్టిగేట్ చేయడానికి ఈడీ రెడీ అయింది. ఇప్పుడు సెలబ్రిటీలు అందరినీ విచారణకు మళ్లీ ఆ కేసు విషయమై పిలిచేందుకు సిద్ధమైంది. దాంతో ఆ 29 మంది సెలబ్రిటీలకు కొత్త చిక్కులు తప్పేలా కనిపించడం లేదు. పోలీసులు విచారణ తర్వాత కేసు పురోగతి ఏమైందనేది ఎవరికి తెలియదు. ఇప్పుడు ఈడీ ఎంటర్ అవ్వడంతో ఈ కేసు ఎటు వైపుకు వెళుతుందనే ఆసక్తి అందరిలో నెలకొంది.బెట్టింగ్ యాప్స్ కేసు గురించి క్లుప్తంగా చెప్పాలంటే... ఇల్లీగల్ యాప్స్ డౌన్‌లోడ్ చేసుకోమని సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు ప్రమోట్ చేయడం వల్ల సామాన్యులు చాలామంది వాటిని డౌన్‌లోడ్ చేసుకున్నారు. వందలు, వేలు నుంచి లక్షల రూపాయలు కోల్పోయిన వారు ఉన్నారు. కొందరు ఆత్మహత్యలు సైతం చేసుకున్నారు. సదరు యాప్స్ ప్రమోట్ చేసినందుకు సెలబ్రిటీలు భారీ మొత్తంలో డబ్బులు తీసుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేశారు. రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాష్ రాజ్, నిధి అగర్వాల్, ప్రణీత సుభాష్, అనన్య నాగళ్ళ, లక్ష్మీ మంచుతో పాటు వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల, బుల్లితెర నటుల్లో విష్ణు ప్రియ భీమనేని, రీతూ చౌదరి, శ్రీముఖి, వర్షిని సౌందరరాజన్, సిరి హనుమంతు, సురేఖ వాణి కుమార్తె బండారు సుప్రీతా నాయుడు, 'బిగ్ బాస్' ఫేమ్ టేస్టీ తేజ, వాసంతి కృష్ణన్, 'కార్తీక దీపం' ఫేమ్ శోభా శెట్టి,



అమృత చౌదరి, నయనీ పావని, నేహా పఠాన్, హర్ష సాయి తదితరులు ఉన్నారు. యువతను ఆకట్టుకునేందుకు బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులు..యూట్యూబర్లు, టాలీవుడ్, బాలీవుడ్ నటులతో ప్రమోషన్ ?చేయిస్తున్నారు. దీని కోసం వారికి లక్షల్లో, కోట్లల్లో చెల్లిస్తున్నారు. అయితే యాప్ ప్రమోషన్‌కు సంబంధించిన మొత్తాన్ని ఐటీ రిటర్న్‌లలో లెక్కలు చూపించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో మనీ లాండరింగ్ కింద ఈడీ కేసు నమోదు చేసింది. మరోవైపు సెలబ్రెటీలు వారు ప్రమోట్ చేసిన వీడియోలను సోషల్?మీడియా యాప్స్‌లో సర్క్యులేట్ చేస్తున్నారు. వారికి లక్షల సంఖ్యలో ఫాలోవర్స్ ?ఉండడంతో బెట్టింగ్? యాప్స్? వేగంగా జనాల్లోకి వెళ్లిపోతున్నాయి.ఈజీమనీ వేటలో అనేకమంది బెట్టింగ్‌కి అడిక్ట్ అవుతున్నారు. లక్కు కలిసి వస్తుందనే ఆశతో లక్షల రూపాయలు బెట్టింగ్‌లకు తగలేస్తున్నారు. ఉన్నతోద్యోగుల నుంచి రోజుకూలీల వరకు, గృహిణుల నుంచి విద్యార్థుల వరకు చాలామంది ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు బానిసలవుతున్నారు. చివరకు లక్షల్లో కనిపిస్తున్న అప్పులను తీర్చే మార్గం కనిపించక..మరోవైపు సొంతవారికి ముఖం చూపించ లేక..బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. తెలుగురాష్ట్రాల్లో రోజుకో చోట వినిపిస్తున్న ఈ బెట్టింగ్ మరణాలు.. అందర్నీ కలచివేస్తోన్నాయి. బెట్టింగ్ యాప్ దారుణాలపై భారీ యుద్ధమే చేసింది టీవీ9. దీంతో స్పందించిన తెలంగాణ ప్రభుత్వం..బెట్టింగ్ యాప్స్‌తో పాటు వాటిని ప్రమోట్ చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు మొదలు పెట్టింది. ఇప్పుడు ఈ వ్యవహారంలోకి ఈడీ కూడా ఎంటర్ అవడంతో బెట్టింగ్ ప్రమోటర్లకు చుక్కలు కనిపించడం ఖాయంగా కనిపిస్తోంది..

# వర్క్ ఫ్రం హోమ్ అంటూ మోసం

**హైదరాబాద్ :** వర్క్ ఫ్రం హోం.. ఫోన్‌లో యాప్ ఓపెన్ చేసి క్లిక్కులు చేస్తే చాలు డబ్బులిచ్చేస్తామని కొన్ని లింకులు వస్తూ ఉంటాయి. వాటిని క్లిక్ చేస్తే జీవితాన్ని అథంపాతాళంలోకి తీసుకెళ్లిపోతారు సైబర్ నేరాళ్లు. హైదరాబాద్ కెపిహెచ్‌బి పోలీస్ స్టేషన్ పరిధిలో తులసి నగర్‌లో ఒక మహిళ ఇలాగే మోసపోయి.. కుటుంబసభ్యులకు ఏం చెప్పాలో తెలియక ప్రాణాలు తీసుకుంది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అనూష అనే మహిళ తన భర్త వెంకన్న బాబుతో కలిసి హైదరాబాద్‌లోని కెపిహెచ్‌బి తులసి నగర్‌లో నివసిస్తోంది. వీరి వివాహం ఐదు సంవత్సరాల క్రితం జరిగింది. వెంకన్నబాబు ఉద్యోగం చేస్తూండగా అనూష ఖాళీగానే ఉంది. వర్క్ ఫ్రం హోం అవకాశం అని ఓ సారి మెసెజ్ రావడంతో క్లిక్ చేసింది. వారు మొదట వెయ్యి రూపాయలు చెల్లించాలని షరతు పెట్టారు. తర్వాత మెల్లగా ఆ రిజిస్ట్రేషన్ అని.. ఈ రిజిస్ట్రేషన్ అని మాటలు చెప్పి దాదాపుగా లక్ష రూపాయలు వసూలు చేసారు. అసలు వర్క్ ఫ్రం జాబ్ ఇవ్వకపోగాఆ లక్ష రూపాయలు కూడా ఇవ్వకుండా మోసం చేశారు. అదే సమయంలో అనూషకు.. ఆన్ లైన్ బెట్టింగుల అలవాటు కూడా ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. ఈ బెట్టింగ్ కారణంగా ఆమె ఆర్థిక స్థితి మరింత దిగజారింది. ఇంట్లో ఉన్న బంగారాన్ని కూడా అమ్మినట్లు పోలీసులు గుర్తించారు. ఈ విషయం ఇంట్లో తెలిస్తే కోప్పడతారన్న భయంతో ఏ దారి లేక అనూష ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఘటన తెలిసిన వెంటనే కెపిహెచ్‌బి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, అనూష మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు .



పోస్ట్‌మార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కెపిహెచ్‌బి పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేశారు. సైబర్ మోసం, బెట్టింగ్‌కు సంబంధించిన వివరాలను లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. అనూష ఉపయోగించిన టెలిగ్రామ్ లింక్‌లు , బెట్టింగ్ యాప్‌ల మూలలను వెలికి తీస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు, సైబర్ మోసాల నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు సైబర్ క్రైమ్ విభాగం సహాయం తీసుకుంటున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ లేదా "వర్క్ ఫ్రం హోం" పేరుతో వచ్చే ఆఫర్‌లపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ప్రజలకు సూచిస్తున్నారు. సైబర్ మోసాల గురించి ఫిర్యాదు చేయడానికి 1930 నెంబర్‌కు కాల్ చేయవచ్చు లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవచ్చు. ఆత్మహత్య నివారణ కోసం రోషిణి హెల్ప్‌లైన్ నెంబర్లు 8142020033/44, 040 66202000/2001 ను సంప్రదిస్తే కౌన్సెలింగ్ ఇస్తారు.

# క్లబ్, పబ్ కాదు... అసెంబ్లీలో చర్చిద్దాం

**హైదరాబాద్ :** కృష్ణా, గోదావరి జల అంశాలపై చట్టసభల్లో చర్చకు రావాలని సూచించాం కానీ.. వీధుల్లో, క్లబ్బుల్లో, పబ్బుల్లో కాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాభవన్ లో బనకచర్ల అంశంపై ప్రజాప్రతినిధులకు ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆ తర్వాత సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రావాలని సూచించాం కానీ సవాల్ చేయలేదన్నారు. కృష్ణా, గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చిద్దామన్నానని చెప్పానన్నారు. కానీ ఒకాయన ప్రెస్ క్లబ్ కు వెళ్లి చర్చకు రమ్మని సవాల్ చేశారని ఇకనైనా వీధులు, పబ్బులు, క్లబ్బులు కాకుండా చట్టసభల్లో చర్చకు రావాలన్నారు. తనను సవాల్ చేసిన వ్యక్తి పేరు ఎత్తడం కూడా తనకు ఇష్టం లేదని కేటీఆర్ గురించి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానిచారు. కేసీఆర్ అసెంబ్లీకి రావడానికి ఆరోగ్యం సహకరించకపోతే.. ఫామ్ హౌస్‌లో చర్చ పెట్టినా సిద్ధమేనని తెలిపారు. తాను మంత్రులను పంపిస్తానని.. వారి సీనియారిటీ సరిపోదంటే తాను కూడా వస్తానన్నారు. తెలంగాణకు కేసీఆర్ చేసిన ద్రోహానికి వెయ్యి కొరడా దెబ్బలు కొట్టాలని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణకు సీమాంధ్ర నేతలు చేసిన ద్రోహం కంటే కేసీఆర్ చేసిన ద్రోహమే ఎక్కువన్నారు. ఆంధ్రోళ్ల పాలెగాడులా కేసీఆర్ మారాడని.. ఈ అంశంపై చర్చిద్దామని అసెంబ్లీకి రావాలని పిలిస్తే రావడం లేదన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని కేసీఆర్ సంతకం పెట్టి వచ్చారని రేవంత్ గుర్తు చేశారు. బేసిన్లు, భేషజాలు లేవంటూ..గోదావరి నీళ్లు రాయలసీమకు తరలించుకుపోవాలని జగన్ కు సలహా ఇచ్చారన్నారు. కృష్ణా పరివాహక ప్రాంతంలోని కేసీఆర్ మరణ శాసనం రాశారని





మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నా రు. తెలంగాణ వచ్చిన తర్వాత పదేళ్లు కేసీఆర్ అధికారంలో ఉన్నారని .. నీటి పారుదల శాఖకు ఆయన కుటుంబంలోని వారే మంత్రులుగా ఉన్నారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కృష్ణా రాష్ట్రంలోకి ప్రవేశించిన చోటే.. ఒడిసి పుట్టుకోవాల్సిందన్నారు. జూరాల నుంచి నీటిని తెచ్చుకునేలా చేసి ఉంటే మరోలా ఉండేదన్నారు. ఆనాడు చిన్నారెడ్డి జూరాల విషయం చెబితే నిండు సభలో కేసీఆర్ అవమానించారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఇప్పుడు ఆంధ్రా వాళ్లు శ్రీశైలం వెనుక నుంచే పోతిరెడ్డిపాడు నుంచి నీటిని తోడేస్తున్నారన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతలకు ఇప్పటికీ నీటి కేటాయింపులు లేవని.. ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వల్లనే ఈ సమస్య వచ్చిందన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే బీఆర్ఎస్ మాట్లాడుతోందని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో 2 లక్షల కోట్లు ఖర్చు చేస్తే పెండింగ్‌లో ఉన్న ఏ ప్రాజెక్టు పూర్తి కాలేదు. చేవేళ్ల పేరు పెట్టి నీళ్లు ఇవ్వకపోతే నిలదీస్తారని పేరు మార్చారు. 11 ఏఐబీపీ ప్రాజెక్టులను కేసీఆర్ ముట్టుకోలేదని రేవంత్ రెడ్డి ఆరోపిం చారు. చచ్చిపోయిన బీఆర్ఎస్ పార్టీని బతికించుకోవడానికే కేసీఆర్ నానా పాట్లు పడుతున్నారని రేవంత్ రెడ్డి విమర్శఇం చారు. చచ్చిపోయిన బీఆర్ఎస్ పార్టీని బతికించుకోవడానికే కేసీఆర్ నీళ్ల సెంటిమెంట్ రేపుతున్నారన్నారు.

## నేర రహిత సమాజ స్థాపనే లక్ష్యం..

**గంజాయి వంటి మత్తు పదార్థాలను ఉక్కుపాదంతో అణిచివేస్తాం**

**బెల్లంపల్లి ఏసిపి ఎన్. రవికుమార్**

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూలై 10** మందమర్రి రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా,ఐపీఎస్ (డీఐజీ),మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, ఐపీఎస్ ల ఆదేశాల మేరకు,నేరరహిత, భయరహిత సమాజాన్ని నిర్మించడంలో భాగంగా ..మందమర్రి పట్టణంలో ప్రత్యేక తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో, మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్,చెంచు కాలనీలలోని పాత నేరస్తులు,సస్పెక్ట్ షీటర్లు,రౌడీషీటర్లు, మరియు సంఘ విద్రోహక శక్తుల ఇళ్లపై ఆకస్మిక దాడులు, తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ... "గతంలో నేరాలు చేసి, పదేపదే శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిపై నిరంతరం నిఘా కొనసాగుతుంది. పాత నేరస్తుల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నాం. యువతను తప్పుదోవ పట్టించే గంజాయి అమ్మకం,రవాణా, వినియోగం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించడమే మా లక్ష్యం.ఎవరైనా గంజాయి వంటి మత్తు పదార్థాల వాడకాన్ని ప్రోత్సహించినా, అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటాం,"అని హెచ్చరించారు.అనంతరం ఏసిపి కాలినడకన కాలనీ మొత్తం తిరుగుతూ, ప్రతి షీటర్ ఇంటికి వ్యక్తిగతంగా వెళ్లి వారి జీవనశైలిని,ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. "గతాన్ని వదిలిపెట్టి, మంచిగా బతకండి. సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడపండి.మీ పిల్లల భవిష్యత్తును నాశనం చేయకండి. మా హెచ్చరికలను పెడచెవిన పెట్టి,మళ్లీ నేర ప్రవృత్తిని పునరావృతం చేస్తే, పీడీ యాక్ట్ నమోదు చేయడానికి కూడా వెనుకాడబోము,"అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.ఈ ఆపరేషన్ అనంతరం,మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో మందమర్రి పాత బస్టాండ్ ప్రాంతంలో 'నాకాబందీ' నిర్వహించారు.సరైన పత్రాలు,నంబర్ ప్లేట్లు లేని వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. అదేవిధంగా,కార్లకు పరిమితికి మించి అమర్చిన బ్లాక్ ఫిల్మ్‌లను తొలగించి, యజమానులకు జరిమానాలు విధించారు.ఇలాంటి వాహనాలను నేరస్తులు తమ కార్యకలాపాలకు వినియోగించే అవకాశం ఉన్నందున ఈ తనిఖీలు చేపట్టినట్టు తెలిపారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని,ఇలాంటి ఆకస్మిక తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని ఏసిపి తెలిపారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై రాజశేఖర్,కాసిపేట ఎస్సై ప్రవీణ్,దేవపూర్ ఎస్సై ఆంజనేయులు, మందమర్రి అదనపు ఎస్సై శ్రీనివాస్,పోలీస్ సిబ్బంది మరియు ప్రత్యేక బలగాలు పాల్గొన్నాయి.

## దత్తాత్రేయ ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు

**- పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు**



**అగ్నిధార న్యూస్ మంథని :**గురు పౌర్ణమి సందర్భంగా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో గురువారం శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ఆలయంలో దత్తాభిషేకం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు పాల్గొని స్వామి వారికి అభిషేకం, సహస్ర నామ అర్చన, మంగళ హారతి,మంత్ర పుష్పం,తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు.రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నట్టు శ్రీనుబాబు తెలిపారు.అనంతరం వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. శ్రీపాద వల్లభుడైన దత్తాత్రేయ స్వామి వారి ఆలయ క్షేత్రంలో ప్రత్యేక భజనలతోపాటు అన్నదానం నిర్వహించారు.

## దత్తాత్రేయ ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు

**- పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు**



**అగ్నిధార న్యూస్ మంథని :** గురు పౌర్ణమి సందర్భంగా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో గురువారం శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ఆలయంలో దత్తాభిషేకం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు పాల్గొని స్వామి వారికి అభిషేకం, సహస్ర నామ అర్చన, మంగళ హారతి,మంత్ర పుష్పం,తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు.రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నట్టు శ్రీనుబాబు తెలిపారు.అనంతరం వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. శ్రీపాదవల్లభుడైన దత్తాత్రేయ స్వామి వారి ఆలయ క్షేత్రంలో ప్రత్యేక భజనలతోపాటు అన్నదానం నిర్వహించారు.



# విడాకుల వార్తలపై స్పందించిన నయనతార.. ఒక్క ఫొటోతో రూమర్స్‌కి చెక్

'లేడీ సూపర్ స్టార్' నయనతార తన భర్త విఘ్నేశ్ శివన్‌తో విడాకులు తీసుకోబోతుందని గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలకు చెక్ పెడుతూ తన భర్తతో అన్యోన్యంగా ఉన్న ఫొటోను షేర్ చేసింది. నయనతార ఇటీవల తన సోషల్ మీడియా స్టోరీస్‌లో ఒక పోస్ట్ షేర్ చేసింది. అందులో.. తెలివి తక్కువ వ్యక్తిని పెళ్లి చేసుకున్నప్పుడు, మ్యారేజ్ అనేది పెద్ద మిస్టేక్. నీ భర్త చేసే పనులకు నువ్వు బాధ్యత వహించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే పురుషులు సాధారణంగా మెచ్యూర్ కాదు. నన్ను ఒంటరిగా వదిలేయండి. నేను ఆల్రెడీ చాలా మీవల్ల ఫేస్ చేశా అంటూ రాసుకోచ్చింది. అయితే ఈ పోస్టును నయన్ కొద్దిసేపటికే డిలీట్ చేసినప్పటికీ, అప్పటికే స్క్రీన్‌షాట్‌ల రూపంలో వైరల్ అయి, నయనతార-విఘ్నేష్ శివన్ మధ్య విభేదాలు తలెత్తాయని, విడాకులు తీసుకోబోతున్నారనే ప్రచారానికి దారితీసింది. ఈ వార్తలు వైరలయ్యిన వెంటనే, నయనతార తన భర్త విఘ్నేష్ శివన్, పిల్లలతో కలిసి పళని సుబ్రహ్మణ్యస్వామి ఆలయాన్ని సందర్శించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఆలయంలో దంపతులిద్దరూ కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, సాష్టాంగ నమస్కారాలు చేశారు. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, వారి మధ్య ఎలాంటి మనస్పర్థలు లేవని, విడాకుల వార్తలు అవాస్తవమని స్పష్టమైంది. అయితే తాజాగా తన విడాకుల వార్తలపై మరోసారి స్పందించింది నయనతార.. తాజాగా నయన్ తన సోషల్ మీడియాలో విఘ్నేష్ శివన్ నేలపై పడుకుని ఉండగా, ఆయనపై ఎక్కి కూర్చున్న ఒక ఫోటోను షేర్ చేస్తూ, "మా గురించి కొన్ని పనికిమాలిన వార్తలు చూస్తున్నప్పుడు మా రియాక్షన్ ఇలాగే ఉంటుంది" అంటూ క్యాప్షన్ ఇచ్చింది.

# ఐరెన్ లెగ్ అన్నారు.. రాత్రికి రాత్రే 9 ప్రాజెక్ట్స్ నుంచి తీసేశారు.. ఇప్పుడు ఇలా..



సాధారణంగా సినీరంగంలో నటీనటులుగా రాణించడం అంత సులభం కాదు. ముఖ్యంగా హీరోయిన్స్ అనేక అవమానాలు, సవాళ్లను ఎదుర్కొని.. ఇప్పుడు ఇండస్ట్రీలో రాణిస్తున్నారు. ప్రస్తుతం స్టార్ హెూదాలో ఉన్న తారలు చాలా కాలంగా ఒక్క సరైన అవకాశం కోసం ఎదురుచూసినవాళ్లే. వచ్చిన ప్రతి ఆఫర్ ఉపయోగించుకుని సహజ నటనతో ప్రేక్షకులను హృదయాలను గెలుచుకున్నారు. అందం, అభినయంతో ఇండస్ట్రీలో తమదైన ముద్రవేసినవారే. ప్రస్తుతం సినీరంగంలో అగ్రకథానాయికగా దూసుకుపోతున్న ఓ హీరోయిన్ కెరీర్ తొలినాళ్లల్లో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నానని.. తనను ఐరెన్ లెగ్ అనే ముద్ర వేశారని.. దీంతో రాత్రికి రాత్రే తనను 9 ప్రాజెక్ట్స్ నుంచి తీసేశారని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె పాన్ ఇండియా టాప్ హీరోయిన్?గా రాణిస్తుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? తనే హీరోయిన్ విద్యాబాలన్. తాజాగా ఓ యూట్యూబ్ ఛానల్?కు ఇచ్చిన ఇంటర్వ్యూలో విద్యా బాలన్ మాట్లాడుతూ.. "కెరీర్ మొదట్లో హీరో మోహన్ లాల్ జోడిగా చక్రం సినిమాలో నటించే ఛాన్స్ వచ్చింది.. షూటింగ్ స్టార్ట్ అయిన కొన్ని రోజులకే ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది. అందుకు నేను కారణం అంటూ ప్రచారం జరిగింది. దీంతో నాపై ఐరెన్ లెగ్ అనే ముద్ర వేసి నాపై విమర్శలు చేశారు. ఆ ఒక్క సినిమా ఆగిపోయిందని తెలిసి రాత్రికి రాత్రే నన్ను 9 ప్రాజెక్ట్స్ నుంచి తొలగించారు. అసలు ఆ సినిమా ఆగిపోవడానికి నేను కారణం కాదు. ఆ సినిమా డైరెక్టర్, మోహన్ లాల్ మధ్య అభిప్రాయ బేధాలు రావడంతో ఆ ప్రాజెక్ట్ ఆపేశారు. కానీ ఆ సినిమా నా కెరీర్ పై ఎంతో ప్రభావం చూపించింది" అంటూ చెప్పుకొచ్చింది.




## ఓటీటీలో 'మోతేవరి లవ్‌స్టోరీ'.. టైటిల్ కొత్తగా ఉందన్న ఆనంద్ దేవరకొండ

అనిల్ జీలా, వర్షిణి రెడ్డి జున్నుతుల ప్రధాన పాత్రల్లో నటించిన తాజా వెబ్ సిరీస్ 'మోతేవరి లవ్‌స్టోరీ'. ఈ సిరీస్‌ను శివ కృష్ణ బుర్రా రూపొందించారు. ఏడు ఎపిసోడ్స్‌గా తెరకెక్కిన ఈ విలేజ్ కామెడీ, లవ్ సిరీస్ ఆగస్ట్ 8 నుంచి ప్రముఖ ఓటీటీ జీ5లో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ సిరీస్‌కు సంబంధించిన పోస్టర్‌ను మేకర్లు రిలీజ్ చేశారు. నటుడు ఆనంద్ దేవరకొండ ఈ కార్యక్రమానికి హాజరై పోస్టర్, టైటిల్‌ను అధికారికంగా ఆవిష్కరించారు. లంబాడిపల్లి అనే గ్రామంలోని ఇద్దరు సోదరులు, స్వర్గస్తులైన తండ్రి ఓ మహిళకు రాసిచ్చిన ఐదు ఎకరాల భూమి, రహస్యంగా ప్రేమించుకుంటున్న సత్తయ్య కుమార్తె అనిత (వర్షిణి రెడ్డి జున్నుతుల), అనుమవ్వ మనవడు పార్షి (అనిల్ జీలా) జంట, ఈ భూ వివాదం, కుటుంబ గర్వం, వారసత్వం మధ్య సాగే ఈ సిరీస్ ఆద్యంతం అందరినీ అలరించేలా ఉంటుంది. ఈ ప్రేమకు వచ్చిన అడ్డంకులు ఏంటి? అన్నది ఆసక్తికరంగా ఉంటుంది. ఇక ఈ టైటిల్, పోస్టర్ రిలీజ్ అనంతరం.. ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ .. 'నాకు చిన్న సినిమా, పెద్ద సినిమా.. చిన్న సిరీస్, పెద్ద సిరీస్ అని అనడం నాకు నచ్చదు. 'మోతెవరి లవ్ స్టోరీ' అనే టైటిల్, పోస్టర్ చాలా కొత్తగా ఉంది. నాకు ఇలా ఈవెంట్లకు రావడం కాస్త భయం. కానీ అనిల్ పిలిచిన వెంటనే రావాలని అనిపించింది. నేను యూఎస్‌లో ఉన్నప్పుడు ఎక్కువగా అక్కడి వారు మై విలేజ్ షో కంటెంట్‌ను చూసేవాళ్లు. నేను కూడా ఫాలో అయ్యేవాడ్ని. మధుర శ్రీధర్ గారు నా దొరసాని సినిమాను నిర్మించి నాకు గొప్ప అవకాశం ఇచ్చారు. ఆ మూవీకి మై విలేజ్ షో కంటెంట్ చూసే డైలాగ్స్, యాసను నేర్చుకున్నాను. నా జర్నీలో మై విలేజ్ షో టీం పాత్ర చాలా ఉంది. ఈ సిరీస్ కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ పెద్ద సక్సెస్ రావాలి. ఈ సిరీస్‌కు సీక్వెల్స్ వస్తూనే ఉండాలి. సక్సెస్ అవుతూనే ఉండాలి' అని అన్నారు. అనిల్ జీలా మాట్లాడుతూ ..'మా 'మై విలేజ్ షో' టీం నుంచి మొదటి సారిగా ఇలా సిరీస్ చేశాం. మధుర శ్రీధర్ గారు మొదటి సిట్టింగ్‌కే కథను ఓకే చేశారు. జీ5 టీం వల్లే ఈ సిరీస్ ఇంత బాగా వచ్చింది. మేం ఇప్పటి వరకు ఎన్నో సార్లు చూశాం. ఆద్యంతం నవ్వుకుంటూనే ఉన్నాం. నన్ను విజయ్ దేవరకొండ అన్ననే సినిమాల్లోకి తీసుకు వచ్చారు. ఇప్పుడు నా కోసం వచ్చిన ఆనంద్ అన్నకి థాంక్స్. మా సిరీస్ ఆగస్ట్ 8న రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.




# 'కేడీ ది డెవిల్' భారీ యాక్షన్ సినిమా (టీజర్)

కన్నడ చిత్ర పరిశ్రమ నుంచి మరో పాన్ ఇండియా చిత్రం 'కేడీ ది డెవిల్' రాబోతుంది. తాజాగా టీజర్ విడుదల చేశారు. ఒకప్పుడు కర్ణాటక రాష్ట్రానికే పరిమితం అయిన కన్నడ త్ర పరిశ్రమ ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో దుమ్మురేపుతోంది. కేజీఎఫ్, కేజీఎఫ్%-%2, విక్రాంత్ రోణా, చార్లీ 777, కాంతార తదితర చిత్రాలు ఇతర పరిశ్రమలను కన్నడం వైపు తిరిగి చూసేలా చేశాయి. ధృవ సర్జా కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి ప్రేమ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో బాలీవుడ్ నటుడు సంజయ్‌దత్ కీలక పాత్ర పోషించారు. ఆపై శిల్పాశెట్టితోపాటు రవిచంద్రన్ నటిస్తున్నారు. కాగా ఈ చిత్రం తమిళనాడు విడుదల హక్కులను ఉదయనిధి స్టాలిన్‌కు చెందిన రెడ్‌జెయింట్ మూవీస్ సంస్థ భారీ ధరకు కొనుగోలు చేసింది. కన్నడం, తెలుగు, తమిళం, మలయాళం హిందీ భాషల్లో భారీ ఎత్తున ఈ చిత్రం డిసెంబర్‌లో విడుదల కానుంది. %ఖఎచీ% ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ నారాయణ కోనంకి, నిషా వెంకట్ కోనంకి నిర్మించారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
RNI TITLE CODE:TELTEL/2024/89359 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com